RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక


www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 138 గురువారం, జూలై 4, 2024 పేజీలు : 4

## మరో బిఆర్ఎస్ ఎమ్మెల్యేపై కేసు నమోదు

హైదరాబాద్: మరో బిఆర్ఎస్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు. కోమరంభీం జిల్లా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీపై కేసు నమోదు అయ్యింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య ప్రోటోకాల్ రగడ రోజురోజుకి ముదురుతోంది. కోమరభీం జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, ఆసిఫాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ మధ్య ప్రోటోకాల్ రగడ తారాస్థాయికి చేరింది. ప్రోటోకాల్ వివాదం వ్యక్తిగత ఘర్షణలకు దారి తీసింది. ఇరు పార్టీల కార్యకర్తలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తుండగా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు ఎమ్మెల్యే కోవా లక్ష్మీపై పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు 296 (B), 351(2) సెక్షన్ల కేసు నమోదు చేశారు.

## భక్తులను మోసం చేస్తున్న దళారులపై చట్టపరమైన చర్యలు : టీటీడీ ఈఓ



**తిరుమల:** టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే టీటీడీ ఆన్‌లైన్ దరఖాస్తులకు ఆధార్‌ను అనుసంధానం చేయాలని ఆలోచిస్తున్న టీటీడీ ఈవో.. ఇప్పుడు దళారీ వ్యవస్థను నిర్మూలించడంపై దృష్టి సారించారు. అందులో భాగంగా బుధవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో టీటీడీ ఈవో పోలీసు, టీటీడీ నిఘా, భద్రతా విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్యామలరావు మాట్లాడుతూ... తిరుమల శ్రీవారి భక్తులను మోసం చేస్తున్న దళారులను గుర్తించి వారిపై ఎప్పటికప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇప్పటివరకు దళారులనపై నమోదైన కేసులను వారం రోజుల్లో పరిష్కరించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వసతి, దర్శనం, అర్ధతసేవ టిక్కెట్ల విషయంలో భక్తులను మోసం చేస్తున్న దళారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈఓ అధికారులను ఆదేశించారు.

### హాథ్రస్ తొక్కిసలాట ఘటనలో...

# 121కి చేరిన మృతుల సంఖ్య

హాథ్రస్: ఉత్తర్ ప్రదేశ్ లోని హాథ్రస్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు మృతుల సంఖ్య 121కి చేరింది. ఇందులో 113 మంది మహిళలు, ఏడుగురు పిల్లలు, ఒక పురుషుడు ఉన్నారు. నిన్న రాత్రి వరకు 116 మంది మరణించగా.. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ బుధవారం మరో ఐదుగురు చనిపోయారు. ప్రస్తుతం వందల మంది చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై స్పందించిన బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హామీ ఇచ్చారు. కాగా, ఆధ్యాత్మిక కార్యక్రమం ఏర్పాటు చేసిన భోలే బాబా పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాబా ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యోగి ఆదిత్యనాథ్ కూడా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలోని ఉన్నత స్థాయి న్యాయ కమిటీ, రిటైర్డ్ పోలీసులు మరియు సీనియర్ సివిక్ అధికారులతో కూడిన సంభావ్య లోపాలపై దర్యాప్తు చేస్తుందని, వీటిలో అనుమతిపై ప్రశ్నలు మరియు గుంపు భద్రతా చర్యలు లేకపోవడంతో సహా అనేకం ఉన్నాయి. ఇప్పటికే ఫ్లాగ్ చేయబడ్డాయి. దోషులను వదిలిపెట్టబోమని ముఖ్యమంత్రి ప్రకటించారు. "ఈ తొక్కిసలాట ప్రమాదం కాదు.. (కానీ), ప్రమాదం కాకపోతే, ఇది ఎవరి కుట్ర? మేము రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరుపుతాము." దేవుడి పాదాలను తాకేందుకు తోస్తున్న భారీ జనసమూహం మరియు 'ప్రార్థన సమావేశం' పూర్తయిన తర్వాత వేదిక నుండి బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వారి మధ్య జరిగిన టగ్ ఆఫ్ వార్ వల్ల తొక్కిసలాట జరిగిందని ఈ ఉదయం వచ్చిన నివేదికలను యోగి ఆదిత్యనాథ్ ధృవీకరించారు. "నేను కొంతమంది సాక్షులతో మాట్లాడాను... 'సత్సంగం'



సమయంలో, మహిళలు దేవుడి పాదాలను తాకాలనుకున్నప్పుడు, ప్రజల సముద్రం ముందుకు నెట్టబడింది మరియు భద్రత (భోలే బాబా వ్యక్తిగత వివరాలు) వెనక్కి నెట్టబడిందని వారు చెప్పారు. అప్పుడు వారు సమస్యను కప్పిపుచ్చడానికి ప్రయత్నించారు," అని అతను చెప్పాడు. "మరియు, ప్రజలను ఆసుపత్రులకు తీసుకువెళుతున్నప్పుడు, భద్రతా బృందం పారిపోయింది." మంగళవారం మధ్యాహ్నం హత్రాస్‌లో 2.5 లక్షల కంటే ఎక్కువ మంది ఉన్నారని అంచనా వేసిన 121 మందిలో పిల్లలు కూడా ఉన్నారు.

## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై నేడు ఢిల్లీ హైకోర్టు విచారణ

న్యూఢిల్లీ: ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో బెయిల్ కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపేందుకు ఢిల్లీ హైకోర్టు బుధవారం అంగీకరించింది. బుధవారం ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్ తరఫు న్యాయవాది దీనిపై అత్యవసరంగా విచారణ జరపాలని కోర్టును కోరారు. దీనికి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్, జస్టిస్ తుషార్ రావు గేదెలతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ శుక్రవారం విచారణ జరుగుపుతామని తెలిపింది. కాగా..ఇదే కుంభకోణానికి సంబంధించి మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అరెస్టు చేయడంతో తీహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్‌ను జూన్ 26న సిబిఐ జైలులోనే అరెస్టు చేసింది. సిబిఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ ఆప్ కన్వీనర్ ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మార్చి 21న ఇడి కేజ్రీవాల్‌ను అరెస్టు చేయగా జూన్ 20న దిగువ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌ను సవాలు చేస్తూ ఇడి హైకోర్టును ఆశ్రయించగా బెయిల్‌పై కోర్టు స్టే ఇచ్చింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలులో అక్రమాలు, అవినీతి చోటుచేసుకున్నాయన్న ఆరోపణలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించిన దరిమిలా ఈ ఎక్సైజ్ పాలసీ రద్దయ్యింది. ఇదిలా ఉండగా ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు జుడిషియల్ రిమాండ్‌ను జులై 12 వరకు పొడిగిస్తూ స్థానిక కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ఎదుట కేజ్రీవాల్ హాజరయ్యారు.

## త్వరలోనే రైతు రుణమాఫీ: భట్టి



**హైదరాబాద్: రుణమాఫీ ఎప్పుడు చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అడుగుతున్నాయని, ప్రజల అభిప్రాయాలు తీసుకొని పథకాలపై విధివిధానాలు రూపొందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని వర్గాలతో మాట్లాడి వచ్చిన రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెడుతామని, త్వరలోనే రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. బుధవారం భట్టి మీడియాతో మాట్లాడారు. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమైన విషయమని, రైతు ఆత్మహత్య వెనక ఎవరు ఉన్న ఉపేక్షించమని హెచ్చరించారు. రైతు ఆత్మహత్య ఘటనపై విచారణకు ఆదేశించామని భట్టి వివరించారు. గత ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేయడానికి ఐదు సంవత్సరాల సమయం తీసుకుందన్నారు. ప్రజలు కట్టిన ప్రతీ పైసా రాష్ట్రాభివృద్ధికి ఉపయోగిస్తామని, జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందన్నారు.**

### 213 మంది...

## ఖైదీలు విడుదల

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా జైళ్లలో ఉన్న 213 మంది ఖైదీలను తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగా విడుదల చేసింది. ఈ రోజున తెలంగాణ జైళ్లలో విడుదలైన ఖైదీలకు చర్లపల్లి సెంట్రల్ జైలు ప్రాంగణంలో కౌన్సెలింగ్ కార్యక్రమం, జాబ్ మేళా నిర్వహించారు. కౌన్సిలింగ్ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపిఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, కరెక్షనల్ సర్వీసెస్, తెలంగాణ, హైదరాబాద్, వై. రాజేష్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (అడ్మిన్), తెలంగాణ, హైదరాబాద్, ఎన్. మురళీ బాబు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (వెల్ఫేర్), తెలంగాణ, హైదరాబాద్, డాక్టర్ డి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, హైదరాబాద్ రేంజ్, హైదరాబాద్, ఎం. సంపత్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, వరంగల్ రేంజ్, హైదరాబాద్, సంతోష్ కుమార్ రాయ్, జైళ్ల సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, చర్లపల్లి, ఎన్. శివ కుమార్ గౌడ్, జైళ్ల సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, హైదరాబాద్, టి.కళాసాగర్, జైళ్ల సూపరింటెండెంట్, ఖైదీల వ్యవసాయ కాలనీ, వరంగల్, ఇతర జైలు సిబ్బంది, విడుదలైన ఖైదీల కుటుంబ సభ్యులు. ఖైదీలకు కౌన్సెలింగ్ చేశారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపిఎస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, కరెక్షనల్ సర్వీసెస్ ప్రసంగించారు. మై నేషన్ ఫిల్లింగ్ స్టేషన్‌లలో విడుదలైన 67 మంది పురుష ఖైదీలు, ముగ్గురు మహిళా ఖైదీలకు జాబ్ ఆఫర్ లెటర్‌లను పంపిణీ చేసింది. విడుదలైన మహిళా ఖైదీలకు ఖర్చుకు తగిన ఉషా కుట్టు మిషన్లను పంపిణీ చేసింది.

### తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ వాయిదా..?

## పీసీసీ ఎంపిక కూడా..?

న్యూఢిల్లీ : ఈ నెల 4వ తేదీన తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని వార్తలు షికారు చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కూడా మీడియాకు లీకులిచ్చారు. కానీ కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో.. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడినట్లు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్ష పదవి ఎంపిక కూడా వాయిదా పడినట్లు సమాచారం. కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతనే కేబినెట్ విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. వారం రోజుల తర్వాత మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ భేటీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీల సమక్షంలో జరిగింది. నేతల అభిప్రాయాలను అధిష్ఠానం అడిగి తెలుసుకుంది. పీసీసీ అధ్యక్ష నియామకంలో బీసీలకు అవకాశం కల్పించాలని ఒక అభిప్రాయానికి వచ్చినప్పటికీ, ఎవరికి ఇవ్వాలో నిర్ణయం తీసుకోలేకపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో నిర్ణయం తీసుకోవడం కంటే



కొంత సమయం వేచి చూసి ఆ తరువాత చర్చించడం మంచిదని అగ్ర నేతలు అభిప్రాయపడినట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో కేబినెట్ విస్తరణ కూడా తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం.

## కాంగ్రెస్‌లో చేరిన కెకె



ఢిల్లీ: సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కె కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే నివాసంలో కెకె కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కెకెకు ఖర్గే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మీ సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి కెకె రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బిఆర్ఎస్ ఎంఎల్ లలో దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, తదితరలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.

## అసలు సినిమా ముందుంది: మోడీ

ఢిల్లీ: లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని గెలిపించారని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. 60 ఏళ్ల తరువాత పార్టీ వరసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రజల నిర్ణయాన్ని తక్కువ చేసి చూపించే ప్రయత్నం విపక్షాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బిజెపి విజయాన్ని కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతుందని దుయ్యబట్టారు. ప్రధాని అబద్ధాలు చెబుతున్నారని, విపక్షాలు నినాదాలు చేసిన అనంతరం వారు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. ప్రతిపక్ష నేతను మాట్లాడనివ్వకపోవడాన్ని నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై మోడీ కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. పెద్దల సభను ప్రతిపక్షాలు అవమానిస్తున్నాయని, చర్చలో పాల్గొనే దమ్ములేక విపక్షం పారిపోయిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ప్రతిపక్షాలను ప్రజలు ఓడించిన తీరు మారడంలేదని మండిపడ్డారు. తమపై జరిగిన విష ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టారని, గతంలో రిమోట్ ప్రభుత్వాన్ని నడిపారని, మా పరిపాలన పదేళ్లు ముగిశాయని, మరో 20 ఏళ్ల మిగిలి ఉందని మోడీ పేర్కొన్నారు. రాజ్యంగం మనందరికీ మార్గదర్శకం కావాలని, రాజ్యాంగం అంటే మాకు చాలా పవిత్రమైం దన్నారు.

త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థక వ్యవస్థగా భారత్ అవతరిం చనుందని, పదేళ్లలో జరిగింది కొంతేనని, అసలు సిన్మా ముందుం దని వచ్చే ఐదేళ్లు పేదరిక నిర్మూళనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

తమ విజయాన్ని చూసి కాంగ్రెస్ ఓర్వలేకపోతోందని.. దేశ ప్రజలు మమ్మల్ని పెద్దమనసుతో ఆశీర్వదించారంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు.



తమపై విషప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టారని.. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తనలాంటి సామాన్యులు పార్లమెంట్ దాకా రాగలుగుతున్నారన్నారు. రాజ్యాంగం అంటే ఆర్టికల్స్ సమ్మిళితం మాత్రమే కాదు.. రాజ్యాంగంలో ప్రతీవాక్యం మహత్తరమైనది.. రాజ్యాంగం మనందరికీ మార్గదర్శకం అంటూ పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి విలువైనదని.. దీపస్తంభంలా పనిచేస్తుందన్నారు. నవంబరు 24న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించినప్పుడు ఇక్కడ రాజ్యాంగాన్ని ప్రదర్శిస్తున్న వారు వ్యతిరేకించారంటూ విపక్షాలపై మండిపడ్డారు.

## సంపాదకీయం

### దేశాభివృద్ధికి అవరోధంగా...

# పేదరికం!

75 ఏండ్ల స్వతంత్ర భారతం అమృతోత్సవాలు ఘనం నిర్వహించుకుంటున్న వేళ పేదరిక సమస్య ప్రభుత్వాలను అనాదిగా వెక్కిరిస్తూనే ఉన్నది. కరోనా మహమ్మారి కల్లోలంతో ఆదాయ మార్గాలు మూతపడడం, నిరుద్యోగం పెరగడం, అసమానతల అగాధాలు ఏర్పడడంతో పేదరిక ఊబిలోకి అభాగ్యులు అనేకం పడిపోయారు. నేటి ఆధునిక డిజిటల్ యుగంలో కూడా పేదరికం ఓ బహువ్యాధి లక్షణంగా (పావర్టీ సిండ్రోమ్) మారడంతో ఈ విష వలయంలో చిక్కిన పేదలు ఆకలి చావుల అంచున నిస్సహాయంగా నిలబడి ఉండడం అత్యంత విషాదకరమే కాదు దేశానికి, దేశవాసులకు అవమానకరం కూడా. ప్రపంచవ్యాప్తంగా 2022లో 25 కోట్ల ప్రజలు పేదరికంలోకి నెట్టబడ్డారని తెలుస్తున్నది. వరల్డ్ పావర్టీ క్లాక్ – 2021 ప్రకారం భారత్‌లో 8.68 కోట్ల జనులు పేదరికంతో సతమతం అవుతున్నట్లు తెలుస్తున్నది. ఇండియాలో పేదరికం 12.3 శాతం తగ్గిందని ప్రపంచ బ్యాంకు తెలపడం కొంత ఊర్లను ఇస్తున్నది. 2011లో పేదరిక శాతం 22.5 ఉండగా, 2019లో 10.2 శాతానికి పడిపోవడం గమనించారు. గ్రామీణ భారతంలో కూడా పేదరికం గణనీయంగా తగ్గడం మరింత ఉపశమనానికి కారణం అవుతున్నది. 2011లో గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 26.3 శాతం ఉండగా, 2019లో 11.6 శాతానికి తగ్గడం శుభ పరిణామమనే చెప్పాలి. కరోనాకు పూర్వం కడు పేదరికంలో (ఎక్స్ట్రీమ్ పావర్టీ) 1 శాతం దేశ ప్రజలు మగ్గుతున్నారని కూడా గణాంకాలు తెలుపుతున్నాయి. ఏ దేశ ప్రగతికైనా అవరోధంగా పేదరికం నిలుస్తుంది. దేశాభివృద్ధికి విఘాతం పేదరికమే. పేదరికం లేని దేశం స్వర్గతుల్యం. పేదరికం ఓ ఆర్థిక సమస్య మాత్రమే కాదు. పేదరికంతో దేశ ఆయుర్దాయం, విద్య, జీవన ప్రమాణాలు, లింగ సమానత్వం, అసమానతలు, ఆరోగ్యం లాంటి పలు ముఖ్య అంశాలు నేరుగా సంబంధాన్ని కలిగి ఉంటాయని తెలుసుకోవాలి. పేదరిక నిర్మూలన లక్ష్యంగా భారత రాజ్యాంగంలో 'చట్టం ముందు అందరూ సమానం, జీవన భద్రత, వెట్టిచాకిరీ నిషేధం, ప్రజాసంక్షేమం, కనీస అవసరాలు పొందే హక్కు' లాంటి పలు అంశాలను పొందుపరిచినా గత 75 ఏండ్లలో ఆశించిన ఫలితాలను పొందలేకపోయాం. దారిద్ర్య రేఖ దిగువన నరకం అనుభవిస్తున్న పేదలను పైకి లాగడానికి ప్రభుత్వాలు నిర్దిష్ట ప్రణాళికలు రచించడం, పవిత్ర భావనతో అమలు పరచడం సత్వరమే జరగాలి. పేదరిక నిర్మూలనకు ఆర్థిక ప్రగతి పథకాలు, మౌళిక వనరుల కల్పన, మానవ వనరుల అభివృద్ధి, పటిష్ట ప్రజాపంపిణి వ్యవస్థల కల్పన, వ్యవసాయ రంగ ఉపాధులు, వ్యవసాయేతర ఉపాధులు, పని కల్పన, ఉద్యోగాల కల్పన మొదలగు పలు రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. శ్రామిక వర్గాలకు ఉపాధి కల్పించగల ప్రాజెక్టులను చేపట్టడం, దేశ పెట్టుబడులతో పేదల చేతులకు పని కల్పించడం విధిగా జరగాలి. పేదరిక నిర్మూలనకు ఆహార భద్రతతో పాటు పటిష్ట ప్రజాపంపిణీ వ్యవస్థలు నిరంతరం చురుకుగా, క్రియాశీలంగా పని చేయాలి. సుస్థిర జీవనోపాధులు, మౌళిక సామాజిక సేవల కల్పన, సామాజిక ఆర్థిక భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలి. స్వల్పకాలిక పథకాలతో పాటు దీర్ఘకాలిక చర్యలు తీసుకున్నపుడే పేదరికం లేని భారతం సిద్ధిస్తుందని మరువరాదు. పేదరిక నిర్మూలనలో జనాభా నియంత్రణ, ప్రాంతీయ అసమానతల తొలగింపు, కనీస అవసరాల కల్పన, ఉన్నత విద్యావ్యాప్తి, నైపుణ్య వికాస కార్యక్రమాలు లాంటివి కొనసాగాలి. పేదరికానికి దేశ వ్యవసాయాభివృద్ధికి విలోమ సంబంధం ఉంటుంది. వ్యవసాయరంగం అభివృద్ధి పెరిగితే పేదరికం నేరుగా తగ్గుతుంది. 1960ల్లో పంజాబ్, హర్యానాల్లో జరిగిన హరిత విప్లవంతో అక్కడ పేదరికం చాలా తగ్గడం చూసాం. అనంతరం వ్యవసాయరంగంలో యాంత్రీకరణ పెరగడంతో ఉద్యోగ ఉపాధులు ప్రభావితం కావడం గత అనుభవంగా గమనించాం. దేశ ఆర్థికాభివృద్ధికి 'లైఫ్ లైన్'గా వ్యవసాయరంగం నిలుస్తున్నది. చిన్న సన్నకారు రైతులకు ఉపశమనం కలించేలా వ్యవసాయానికి ప్రభుత్వాలు చేయూతను ఇవ్వాల్సి కనీస బాధ్యత ఉన్నది. కరువుకాటకాలు, నీటి ఎద్దడి ప్రాంతాలు, వర్షాధార వ్యవసాయాలకు ప్రాణవాయువును అందించడం కొనసాగాలి. మౌళిక వనరుల కల్పన రంగాలు పేదరికాన్ని తగ్గించేవిగా ఉండాలి. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలుగా పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్ల మేకల పోషణ వృత్తి, రవాణా, చిరు వ్యాపారాలు, హస్తకళలు, వ్యవసాయ ఆధార ఉపాధులకు పెద్ద పీట వేయాలి. ఉచిత పథకాలు స్వల్పకాలిక ఫలితాలను ఇస్తాయని గమనిస్తూ దీర్ఘకాలిక ఉద్యోగ ఉపాధులపై అధిక దృష్టిని కేంద్రీకరించాలి. 'చేపల్ని ఉచితంగా ఇవ్వడం కాదు చేపలు పట్టే నైపుణ్యాన్ని నేర్పుదాం' అనే సూత్రాన్ని అమలు చేసినపుడే ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరుస్తుంది. ఓటు బ్యాంకు సంక్షేమ ఉచిత మంత్ర నిర్ణయాలను క్రమంగా తగ్గించుకుంటూ, దీర్ఘకాలిక సుస్థిరాభివృద్ధి దిశగా తమ కాళ్ల మీద తామే నిలబడేలా పేదలకు గౌరవప్రదమైన ఉద్యోగ ఉపాధులను కల్పించడం కనీస కర్తవ్యంగా ప్రభుత్వాలు దిశ నిర్దేశనం చేయాలి.

# గత ఐదు సంవత్సరాలుగా సేవలందించిన ప్రజా ప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై గత ఐదు సంవత్సరాలుగా గ్రామం మండల అభివృద్ధిలో తమ వంతుగా సేవలు అందించి వారి పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న మండల పరిషత్ సభ్యుల ఎమ్మెల్యే మల్లారెడ్డి ఘనంగా సన్మానించారు. శామీర్ పెట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నారు. మండల పరిషత్ సభ్యుల పదవి కాలం పూర్తి అయినా సందర్భంగా ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను, కో అప్షన్ సభ్యులను సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ పదవి కాలంలో నియోజకవర్గంలోని గ్రామాలలో గుడిలో రోడ్లు ఎన్నో నిర్మించుకున్నా మని తెలిపారు. మీరంతా ప్రజలందరికీ గుర్తుండిపోతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనిత, ఎంపీపీ ఎల్లుభాయి, ఎంపీడీఓ మమత భాయి, తహసిల్దార్ యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీ లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మూడు చింతలపల్లి మండలంలో...**

మూడు చింతలపల్లి మండలంలో ఎంపీపీ హారిక మురళి గౌడ్ ను జడ్పిటిసి హరి వర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్ మేరీ సెంట్రల్ పాఠశాలలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం








**శామీర్ పేట, (గరుడ వార్త ) :** అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని సెంట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో అందరికీ అవగాహన కల్పిస్తూ వేడుకల జరుపుకున్నారు. శామీర్ పేట్ మండలం తుర్కపల్లి గ్రామంలోని సెంట్ మేరీస్ సెంట్రల్ స్కూల్ లో బుధవారం అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూలై 3న నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంట్ మేరీస్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు, తుర్కపల్లి పోలీసుల సహకారంతో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు ఫ్లెక్సీలు, ప్లే కార్డులు పట్టుకొని శ్లోకాలతో ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఏళ్ల వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ప్లాస్టిక్ వల్ల కలుగుతున్న పర్యావరణ కాలుష్యం గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే ర్యాలీకి సహకరించిన తుర్కపల్లి పోలీస్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జెస్ గ్రేస్, గౌసియా, ఉపాధ్యాయ బృందం, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ భేటీ.. వ్యూహాలు, ప్రతి వ్యూహాలు




**హైదరాబాద్:** జీహెచ్ఎంసీ పాలకమండలి ఈ నెల 6న నిర్వహించనున్న సమావేశానికి సంబంధించిన అధికార, విపక్ష పార్టీలకు చెందిన కార్పొరేటర్లు వ్యూహం, ప్రతి వ్యూహాలు రచిస్తున్నారు. ముఖ్యంగా అధికార పార్టీ అయిన కాంగ్రెస్‌కు కౌన్సిల్‌లో కేవలం 12 మంది కార్పొరేటర్లే ఉన్నా, అధికార పార్టీని, అధికారులను పలు అంశాల్లో నిలదీసి ఇరకాటంలో పెట్టేందుకు విపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల కార్పొరేటర్లు వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశానికి ఇప్పటికే 148 ప్రశ్నలు కార్పొరేటర్ల నుంచి రాగా, కేవలం 25 ప్రశ్నలను మాత్రమే సభలో ప్రస్తావించేందుకు మేయర్ గద్వాల విజయలక్ష్మి ఎంపిక చేసినట్లు సమాచారం. ముఖ్యంగా విపక్షాలకు చెందిన కార్పొరేటర్లు వర్షం సహాయక చర్యలు, కుక్కలు, దోమల బెడద, సీజనల్ వ్యాధులు, జీహెచ్ఎంసీ అప్పులు, ఆర్థిక సంక్షోభంతో పాటు ట్యాక్స్ కలెక్షన్, టౌన్‌ప్లానింగ్ వంటి అంశాలపై అధికారులను నిలదీసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. బీజేపీ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి, నిధుల కేటాయింపుపై నిలదీసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. పాతబస్తీలోని పలు సమస్యలతో పాటు కార్పొరేటర్ల బడ్జెట్‌పై మజ్లిస్ ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. శానిటేషన్, నాలాల పూడికతీత, దోమల నివారణ వంటి అంశాలపై అధికారుల పనితీరును కౌన్సిల్ సమావేశంలో ఎకరవుపెట్టేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దీనికి తోడు కొందరు బీజేపీ కార్పొరేటర్లు సర్కారు జీహెచ్ఎంసీకి చెల్లించాల్సిన ప్రొఫెషనల్ ట్యాక్స్, ప్రాపర్టీ ట్యాక్స్, మ్యుటేషన్, స్టాంప్స్, డ్యూటీ నిధుల కేటాయింపునకు సంబంధించిన ఇప్పటికే ప్రశ్నలు సమర్పించినట్లు తెలిసింది. తమ ప్రశ్నలు కౌన్సిల్‌లో ప్రస్తావించకుంటే నిరసన వ్యక్తం చేయాలని విపక్షాలకు చెందిన కొందరు కార్పొరేటర్లు భావిస్తున్నట్లు సమాచారం. ఇతర ప్రభుత్వ శాఖల నుంచి జీహెచ్ఎంసీలోకి డిప్యూటేషన్లపై వచ్చి, గడువు ముగిసినా, సీట్లు వదలని అధికారుల పనితీరుపై అధికార, విపక్షాలకు చెందిన పలువురు కార్పొరేటర్లు గుర్రుతో ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ఫోన్లు చేసినా, రెస్పాన్స్ కాని అధికారులపై కౌన్సిల్‌లో నిలదీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ప్రజాప్రతినిధులు ఫోన్లు చేసినా, రెస్పాన్స్ కాని అధికారుల నుంచి జీహెచ్ఎంసీ ఫోన్లు వెనక్కి తీసుకోవాలని, దీంతో కనీసం జీహెచ్ఎంసీపై సెల్‌ఫోన్ బిల్లుల భారమైన తగ్గుతుందని పలువురు కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశంలో డిమాండ్ చేసే అవకాశం సైతం లేకపోలేదు. దీనికి తోడు గత కౌన్సిల్ సమావేశంలో అడ్వర్‌టైజ్‌మెంట్లు, శానిటేషన్‌లలో జరిగిన పలు అక్రమాలపై విచారణ జరిపేందుకు కార్పొరేటర్లతో నియమించిన కమిటీ విచారణపై పలు విపక్షాలు ప్రశ్నించేందుకు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం.

# విశాఖ స్థానిక ఎమ్మెల్సీ పోటీ...బరిలో ఎవరు



**విశాఖపట్టణం:** ఎమ్మెల్యే వంశీ రాజీనామాతో ఖాళీ అయిన విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో నోటిఫికేషన్ వెలువడనుంది. ఇందుకోసం తెలుగుదేశం పార్టీలో పెద్ద ఎత్తున లాబింగ్ జరుగుతోంది. 164 స్థానాలతో అధికారంలో వచ్చింది టీడీపీ. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఓటర్ల మద్దతు పొందడం సులభం అన్నది టీడీపీ నేతల అభిప్రాయం. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే నేతల సంఖ్య పెరుగుతోంది. ఈ వరుసలో టీడీపీ నుంచి అవకాశం ఎవరికి వస్తుంది. కౌంటర్ గా వైఎస్ఆర్సీపీ నుంచి బరిలో ఎవరిని దింపే అవకాశం ఉందన్న చర్చ ప్రస్తుతం పెద్ద ఎత్తున సాగుతోంది. విశాఖ స్థానిక సంస్థల నుంచి 2021లో వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిహెచ్ వంశీకృష్ణ యాదవ్ అనంతం మారిన పరిణామాల్లో పార్టీ వీడారు. 2023 డిసెంబర్‌లో అప్పటి అధికార పార్టీకి రాజీనామా చేయడంతో పాటు జనసేనలో చేరిపోయారు. అధికార పార్టీ అధినేత తోపాటు ఇతర నేతలను విమర్శించడంతో పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఆయనకు కౌన్సిల్ చైర్మన్ నోటీసులు ఇవ్వడం, అనర్హత ప్రకటించడమే కాకుండా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాన్ని ఖాళీగా చూపించడం వరకు చకచకా జరిగిపోయాయి. ఇది జరిగి ఇప్పటికీ దాదాపు నాలుగు నెలలుగా వస్తుంది. ఆరు నెలలలోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండడంతో కేంద్ర ఎన్నికల కమిషన్ త్వరలో వీటిపై ఒక నిర్ణయాన్ని వచ్చే అవకాశం ఉంది. అంటే వీలైనంత త్వరలో రెండు నెలల్లోనే ఎన్నిక పూర్తి చేయాల్సి ఉండడంతో ఈ ప్రక్రియ వీలైనంత తొందరలో ప్రారంభమయ్యేలా కనిపిస్తోంది. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎన్నికలపై మరోసారి అందరి దృష్టి పడింది. 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో దాదాపు 90 శాతానికి పైగా స్థానిక సంస్థలని అప్పటి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. దీనిపై అప్పట్లోనే అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్ద యుద్ధమే నడిచింది. స్థానిక సంస్థల్లో దాదాపు అన్ని స్థానాలను కైవసం చేసుకోవడంతో వాటి ఆధారంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులే విజయం సాధిస్తూ వచ్చారు. ఆ క్రమంలోనే విశాఖ స్థానిక సంస్థల నుంచి టీడీపీ ఎవరిని పోటీ కూడా దింపలేకపోయింది. దాంతో వంశీ యాదవ్ ఎన్నిక అప్పట్లో 2021లో ఏకగ్రీవమైంది. మొదటి నుంచి ఎమ్మెల్యే కావాలన్న లక్ష్యంతో ఉన్న వంశీ అసంతృప్తి గానే ఎమ్మెల్సీ తీసుకున్నారు. తదనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో రెండేళ్ల ఎమ్మెల్సీ పదవి తర్వాత 2023 డిసెంబర్‌లో వైసీపీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన మూడు రోజుల తర్వాత తొమ్మిది పేజీల ఘాటైన లేఖను వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు జగన్‌కు రాస్తూ, పార్టీ విధానాల్ని తీవ్రంగా దుయ్యబట్టారు. అయితే ఎమ్మెల్సీ పదవికి మాత్రం తాను రాజీనామా చేయబోనని, తాను పడ్డ కష్టానికి ఇచ్చిన గుర్తింపు తప్పా.. వైఎస్ఆర్‌సీపీ నాకేమీ గంపగుత్తగా, ఉచితంగా ఈ పదవి ఇవ్వలేదంటూ వంశీ అప్పట్లో పెద్ద రాద్ధాంతమే చేశారు. కానీ జనసేనలో చేరి పార్టీ అధిష్టానం మీద పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుండడంతో పార్టీ ఫిరాయింపుల కింద ఎమ్మెల్సీ పదవిని రద్దు చేస్తూ శాసనమండలి చైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. 2024 ఫిబ్రవరిలో దానికి సంబంధించి ఆ స్థానాన్ని ఖాళీ చూపిస్తూ గెజిట్ కూడా విడుదల చేశారు. ప్రస్తుతం జూలై నెల ప్రారంభంతో దాదాపుగా నాలుగు నెలలు ముగిశాయి మరో రెండు నెలల్లో ఈ స్థానానికి ఎన్నిక జరపాల్సి ఉంది. అందుకోసం అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలని తిరిగి ప్రారంభించాయి.

# ఎవరీ భోలే బాబా



**లక్నో:** ఎవరీ భోలే బాబా..? లక్షల మంది భక్తులు వెళ్లేంతగా.. ఆ సత్సంగ్‌లో ఏముంది..?యూపీలోని ఎటా జిల్లాలోని పాటియాలీ తహసీల్ ప్రాంతానికి చెందిన భోలే బాబా అసలు పేరు.. సూరజ్‌పాల్. కాన్షీరామ్‌నగర్‌కు చెందిన ఇతడు.. తనను తాను దేవుడికి ప్రతిరూపంగా చెప్పుకుంటాడు. ఉత్తరప్రదేశ్ పోలీస్ విభాగంలో పనిచేసిన సూరజ్‌పాల్.. 2006లో వీఆర్ఎస్ తీసుకుని భోలే బాబాగా అవతారం ఎత్తాడు. తనకు ఎవరూ గురువులు లేరని, భగవంతుడే తనకు జ్ఞానాన్ని అనుగ్రహించాడని చెప్పుకుంటాడు భోలే బాబా. మొదట్లో తన సొంత గ్రామంలోనే ఒక గుడిసెలో ఉంటూ ఆధ్యాత్మిక ఉపదేశాలు చేసిన భోలేబాబా.. ఇతర ప్రాంతాల్లో కూడా తన ఆశ్రమాలను ఏర్పాటు చేశాడు. ఇతడికి ఉత్తరప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా లక్షల సంఖ్యలో భక్తులు ఉన్నారు. తన భక్తులకు బోధనలు ఇచ్చేందుకు ప్రతి ఏటా సత్సంగ్ పేరుతో భారీ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తాడు భోలే బాబా. ఈ సత్సంగ్‌లో తన భార్యతో పాటు ఆసనంలో కూర్చుని బోధనలు అందిస్తాడు భోలే బాబా. కార్యక్రమం చివర్లో బాబా అనుచరులు భక్తులకు జలాన్ని పంపిణీ చేస్తారు. ఈ పవిత్ర జలం తీసుకుంటే రోగాలు దూరమవుతాయని భక్తుల విశ్వాసం. అందుకే ఈ సంత్సంగ్‌కు లక్షల సంఖ్యలో జనం తరలి వస్తుంటారు. కరోనా సమయంలో కూడా నిబంధనలు పాటించకుండా.. 50వేల మందితో ఈ కార్యక్రమం నిర్వహించాడు భోలే బాబా. ప్రస్తుతం ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో గత రెండేళ్లుగా భారీగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు..బాబా అనుచరులు. ఈ ఏడాది రతిభాన్పూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రచారం కూడా నిర్వహించారు. ఊరూరా పోస్టర్లు అంటించారు. అయితే ఇంతపెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నా కూడా.. పోలీసుల నుండి గానీ, అధికార యంత్రాంగం నుండి గానీ ఎలాంటి అనుమతులు తీసుకోలేదు నిర్వాహకులు. అటు అధికారం యంత్రాంగం కూడా ఈ బాబా వ్యవహారంలో చూసి చూడనట్టు వ్యవహరించింది. స్థానిక ఆధ్యాత్మిక గురువు సంస్మరణార్థం ఏడాదికి ఒకసారి మాత్రమే జరిగే ఈ కార్యక్రమానికి.. నిర్వాహకులు భోలే బాబా సత్సంగ్ పేరుతో భారీగా ప్రచారం నిర్వహించారు. దీంతో ఉత్తరప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. 50 వేలమందికి పైగా వచ్చిన భక్తులను.. రాత్రి 11 గంటల నుంచి బారికేడ్లు అడ్డుపెట్టి..రోడ్లపై నిర్బంధించారు.

## మెకానిక్ ల న్యాయమైన కోరికలు తీరుస్తాం: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్


**తాడేపల్లిగూడెం:** మెకానిక్ లలో న్యాయమైన కోరికలు తీర్చడానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎస్వీఆర్ సెంటర్ నందు ప్రపంచ మెకానిక్ల దినోత్సవం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానిక్ లకు ప్రస్తుతం టెక్నాలజీ పెరుగుతున్న సందర్భంలో నూతన టెక్నాలజీ పై శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తో మాట్లాడి వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రస్తుతం వచ్చిన మోటార్ వెహికల్స్ మరమ్మత్తుల శిక్షణ ఇప్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో మెకానిక్ లో ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ సంఘ అధ్యక్షులు కొమ్మిశెట్టి వెంకటరాజు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, నల్లమోలు మోహన్, మరియు ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టేకాఫ్‌కు ముందే విమానంలో మృతి చెందిన మహిళ..!



దాదాపు నాలుగేళ్ల తర్వాత ఇండియాలో ఉన్న తన కుటుంబాన్ని చూడాలని ఎంతో సంతోషంతో విమానం ఎక్కిన మహిళ, ఆ కోరిక తీరకుండానే విమానంలో తన సీటులోనే చనిపోయిన విషాదకర ఘటన ఇటీవల చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే, భారత సంతతికి చెందిన 24 ఏళ్ల మన్‌ప్రీత్ కౌర్, నాలుగేళ్ల తర్వాత మొదటిసారిగా ఇండియాలోని తన కుటుంబాన్ని చూడటానికి జూన్ 20న ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నుంచి ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న విమానం ఎక్కింది. లోపల తన సీటు బెల్ట్ పెట్టుకుంటున్న సమయంలో ఒక్కసారిగా ఆమె కుప్పకూలిపోయారు. దీంతో వెంటనే విమాన సిబ్బంది ఆమెను కాపాడటానికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి ప్రయత్నించినప్పటికి అప్పటికే మన్‌ప్రీత్ కౌర్ మృతి చెందారు. ఆమె స్నేహితుడు, గురుదీప్ గ్రేవాల్ మాట్లాడుతూ, విమానం ఎక్కే ముందు కూడా ఆమె ఆరోగ్యంగానే ఉంది. కానీ లోపల కూర్చున్నాక సీట్‌బెల్ట్ ధరించడానికి ప్రయత్నించినప్పుడు, ఆమె అశ్వస్థకు గురై కుప్పకూలిపోయి మరణించిందని తెలిపాడు. ఆమె మరణానికి కారణం క్షయవ్యాధి అయి ఉండవచ్చని తెలుస్తోంది. మన్‌ప్రీత్ కౌర్ మృతదేహాన్ని ఇండియాలోని స్వగ్రామానికి తరలించడానికి గ్రేవాల్ నిధుల సేకరణ చేస్తున్నారు. ఆమె 2020 మార్చిలో ఆస్ట్రేలియాకు వెళ్లారు. మన్‌ప్రీత్ ఆస్ట్రేలియా పోస్ట్‌లో పనిచేస్తున్నట్లు, చెఫ్ కావాలనుకుంటున్నారని ఆమె స్నేహితుడు పేర్కొన్నాడు.

## ఖైదీలకు ఉక్రెయిన్ బంపర్ ఆఫర్!..



గత రెండున్నర సంవత్సరాలుగా రష్యాతో యుద్ధంలో పోరాడుతున్న ఉక్రెయిన్ జైళ్లలో ఉండే ఖైదీలకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. యుద్ధంలో పాల్గొని దేశం తరుపున పోరాడతామంటే విడుదల చేస్తామని తెలిపింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్ తన సైనికులను భారీగా కోల్పోయింది. దీంతో ఉక్రెయిన్ సిబ్బంది కొరతతో సతమతమౌతుంది. ఈ నేపథ్యంలోనే సిబ్బంది కొరతను తీర్చుకొని సైన్యాన్ని పటిష్టం చేసేందుకు దేశ వ్యాప్తంగా భారీగా నియమకాలకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే మరో అడుగు ముందుకేసి జైళ్లలోని ఖైదీలను కూడా మిలటరీల చేర్చుకునేందుకు సిద్ధపడింది. దీనికోసం వారికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. మస్కోకు వ్యతిరేకంగా పోరాడతామనే వారిపై కేసులు కొట్టేసి జైలు నుంచి విడుదల చేస్తామని ఖైదీలకు ఆఫర్ ఇచ్చింది. దీని కోసం వారికి ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహించి.. ఈ నిర్బంద జీవితానికి ముగింపు పలకి, కొత్త జీవితాన్ని ప్రారంభించండి అని చెబుతూ.. ఇందుకోసం మీరు మాతృభూమిని కాపాడుకునేందుకు ఫ్రంట్ లైన్ లో పోరాడాలని వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. కాగా గత నెలలో ఖైదీలను విడుదల చేసి ఆర్మీలో చేర్చుకునేందుకు ఉక్రెయిన్ పార్లమెంట్ ప్రత్యేక బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారం ఇప్పటికే 3000 వేల మంది ఖైదీలను పైలట్ ప్రోగ్రామ్ కింద ఆర్మీలో జాయిన్ చేసుకున్నారు. ఇప్పుడు మరో 27 వేల మందిని రిక్రూట్ చేసుకుంటున్నారు.

# హిందూ సమాజానికి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

### - పదేళ్ల బీజేపీ పాలన ప్రజాస్వామ్య బద్దంగా కొనసాగింది
### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్


**జగిత్యాల:** బీజేపీ పదేళ్ల పాలనలో రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని దేశంలో హింసను ప్రేరేపిస్తున్నారని అవినీతి గురించి ప్రశ్నిస్తే ఈ డి,సి బి ఐ లతో దాడులు చేయిస్తున్నారని పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఓ రాజకీయ అజ్ఞాని చేసిన వ్యాఖ్యలు గా ఉన్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. బుధవారం జిల్లాలోని పెగడపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని ఆచరిస్తున్న కోట్లాది హిందువులను కించపరిచే విదంగా మాట్లాడిన రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 1975 లో ఏమర్జెన్సీ విధించి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీసిన కాంగ్రెస్ పార్టీ వేలాది సిక్కుల ఊచకోతకు కారణమైన వారు రాజ్యాంగం గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. గత పదేళ్ల బిజెపి పాలనలో రాజ్యాంగానికి లోబడి మోదీ ప్రభుత్వం పని చేసిందని 370 ఆర్టికల్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, రామాలయ నిర్మాణం, పెద్ద నోట్ల రద్దు, ట్రిపుల్ తలాక్ లాంటి అన్ని బిల్లులు కూడా రాజ్యాంగబద్ధంగా ఆమోదింపబడ్డాయనే విషయాన్ని రాహుల్ గుర్తెరగాలని అన్నారు. బిజెపి పదేళ్ల పాలనలో దేశంలో ఎక్కడా కూడా ఒక మత ఘర్షణ జరగలేదని మణిపూర్లో జరిగిన హింసకు కాంగ్రెస్ పార్టీయే కారణమని అన్నారు. ఈడీ,సీబీఐ సంస్థలు స్వయం ప్రతిపత్తి గల సంస్థలని అవినీతిపరులైన వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీని కూడా వదిలే ప్రసక్తే లేదని మోడీ గారు మొదటి నుంచి చెప్తున్నారని 60 ఏళ్లు అధికారంలో ఉండి ప్రజల సొమ్మును కాంగ్రెస్ నాయకులు దోచుకుని దాచుకున్నారు కాబట్టి ఈ డి,సిబిఐ దాడులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భయపడుతున్నారని విమర్శించారు. ఈ డి, సి బి ఐ దాడులు చేస్తే కాంగ్రెస్ నాయకులు వారి సచ్చీలతను నిరూపించుకొని ప్రజాక్షేత్రంలో నిలబడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బతికేపెల్లి ఎంపీటీసీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూయ బీజేవైఎం మండల అధ్యక్షులు కిషోర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు విరామం లేదు

### - ప్రజా సేవ చేయడంలో ఐదు సంవత్సరాలు కష్టపడ్డా - ప్రజలకు సేవ చేయడం చాలా సంతృప్తినిచ్చింది.
### - ఆత్మీయ సమ్మేళనం లో హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస

**హుస్నాబాద్:** ప్రజల కోసం పనిచేసే ఏ ప్రజాప్రతినిధికి ప్రజాసేవ చేయడంలో విరామం లేదని ప్రజాప్రతినిధులకు తమ జీవితం ప్రజలకు అంకితం అయ్యేవిధంగా పనిచేశామని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు బుధవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక జెడ్పిటిసి ఎంపీపీ మరియు ఎంపీటీసీలకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మానస మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పరిపాలన నాకు ఎంతో సంతృప్తినిచ్చిందని ప్రజాసేవ చేయడంలో నేను ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ఎంతో కష్టపడి పనిచేసి మంచి గుర్తింపు పొందే విధంగా ఒక గిరిజన బిడ్డగా నా వంతు కృషి చేశానని అన్నారు ప్రజా ప్రతినిధులకు ప్రజాసేవ చేయడంలో విరామము లేదని ఎప్పటికీ ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని అధికారం ఉంటేనే చేస్తామననే ధోరణి లేకుండా అందరూ మానవతా దృక్పథంతో గ్రామాలలో కానీ మండలాలలో కానీ సమస్య ఏక్కడ ఉంటే అక్కడ ప్రజా సమస్యలు తీర్చడానికి నాయకులు ముందుండాలని ఆమె అన్నారు ఈ ఐదు సంవత్సరాల పరిపాలన కాలంలో ప్రజలకు సేవ చేయడం నాకు సంతృప్తినిచ్చిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి ఎంపిటిసిల పోరం అధ్యక్షులు శ్రీనివాస్ మరియు వివిధ గ్రామాల ఎంపీటీసీలు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించారు.

# ఆ మృతులకు ప్రభుత్వాన్ని నిందించొద్దు



**నైరోబి :** ఆందోళనకారుల మృతికి ప్రభుత్వాన్ని నిందించవద్దని కెన్యా అధ్యక్షుడు విలియం రూటో పిడివాదం చేశారు. సోమవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... మరణాలకు తాను కారణం కాదని అన్నారు. ఇది చాలా దురదృష్టకరమని, ప్రజాస్వామ్యంలో అవి తమ సంభాషణలో భాగం కాకూడదని అన్నారు. 19 మంది మృతిపై విచారణ జరుగుతోందని, ప్రతి ఒక్క ఘటనకు వివరణ ఉంటుందని అన్నారు. పోలీసులు తమ శక్తి మేర బాధ్యతలు నిర్వర్తించారని అన్నారు. చట్టాన్ని అతిక్రమించిన పోలీసులపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పార్లమెంటుపై దాడి చేసిన వారిని కూడా బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. నేరస్థులు పార్లమెంటులోకి చొరబడి అల్లకల్లోలం సృష్టించారని అన్నారు. పార్లమెంట్‌పై, న్యాయవ్యవస్థపై దాడి చేసిన వారికి సంబంధించిన వివరాలను సిసిటివి ఫుటేజీ నుండి సేకరిస్తామని అన్నారు. చాలా మంది పారిపోయారని, అయితే వారిని తప్పకుండా పట్టుకుంటామని అన్నారు. చివరి నిమిషంలో ఆర్థిక బిల్లు ఉపసంహరణపై స్పందిస్తూ%ౌ% దాదాపు రెండేళ్లు వెనక్కి వెళ్లామని, ప్రభుత్వం భారీగా రుణం తీసుకోవాల్సివుంటుందని అన్నారు. అయితే బిల్లు విషయంలో ప్రజలకు తగిన వివరణనిచ్చి వుండాల్సిందని అన్నారు. ఆర్థిక బిల్లు దేనికి సంబంధించినదో, ప్రజలకు ఏవిధంగా ఉపకరిస్తుందో వివరించడానికి తనకు అవకాశం ఇస్తే.. ప్రజలు తప్పకుండా తనతో ఏకీభవించేవారని అన్నారు. 1963లో బ్రిటన్ నుండి స్వాతంత్ర్యం పొందిన తర్వాత మొదటిసారి దేశవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగాయి. ప్రజలపై పన్నుల భారాన్ని పెంచుతూ తీసుకొచ్చిన ఆర్థిక బిల్లును ఉపసంహరించుకోవాలంటూ ప్రజలు ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆందోళనకారులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో సుమారు 30 మంది మరణించారు. ఆందోళనలో మృతి చెందిన వారి సంస్మరణార్థం వందలాది మంది ప్రజలు శనివారం కెన్యా రాజధాని నైరోబీలో భారీ ప్రదర్శన చేపట్టారు. క్యాండిల్స్, జాతీయ జెండాలు చేపట్టి నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో గాయపడిన వారికి చికిత్సనందిస్తున్న ఆస్పత్రి వరకు ప్రజలు మార్చ్ చేపట్టారు.

# రెండో రౌండ్ దిశగా ఫ్రాన్స్



**పారిస్ :** మొదటి రౌండ్ ఫ్రెంచ్ పార్లమెంట్ ఎన్నికల్లో మాక్రాన్ నేతృత్వంలోని మధ్యేవాద నయా ఉదారవాద పార్టీ రినైజాన్స్‌కు వామపక్ష, ప్రగతిశీల శక్తులతో కూడిన పాపులర్ ఫ్రంట్ గట్టి షాక్ ఇచ్చింది. 29 శాతం ఓట్లతో పాపులర్ ఫ్రంట్ రెండవ స్థానంలో నిలవగా, మాక్రాన్ పార్టీ మూడవ స్థానంలో నిలిచింది. దీంతో మాక్రాన్‌కు వచ్చే మూడేళ్లు దినదిన గండమే. పచ్చి మితవాద పార్టీ నేషనల్ ర్యాలీకి 34 శాతం ఓట్లు రాగా, మాక్రాన్ పార్టీకి 21 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. లీపెన్ పార్టీకి, పాపులర్ ఫ్రంట్‌కు మధ్య ఓట్ల తేడా కేవలం 5 శాతం మాత్రమే. మొదటి రౌండ్‌లో ఏ పార్టీకి లేదా కూటమికి మెజార్టీకి అవసరమైన 50శాతానికి పైగా ఓట్లు లేదా నమోదయిన మొత్తం ఓటర్లలో 25 శాతం దాకా లభించకపోతే రనాఫ్ ఎన్నికలు అనివార్యం. ఆదివారం జరిగిన ఎన్నికల్లో గత నలభై ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా పోలింగ్ శాతం నమోదయింది. మొదటి రౌండ్‌లో 60 మంది అభ్యర్థులు ఎన్నిక కాగా, వీరిలో నేషనల్ ర్యాలీ నుంచి 38 మంది, పాపులర్ ఫ్రంట్ నుంచి 21 మంది, మాక్రాన్ పారీ నుంచి ఇద్దరు ఉన్నారు. ఈ నెల 7న జరిగే రెండో రౌండ్ ఎన్నికల్లో 500 స్థానాలు భర్తీ కావాల్సి ఉంది. ఈసారి హంగ్ పార్లమెంట్ ఏర్పడుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఫలితంగా మరింత రాజకీయ అనిశ్చితి నెలకొంటుందని భావిస్తున్నారు. రద్దైన పార్లమెంట్‌లో నేషనల్ ర్యాలీకి కేవలం 88 సీట్లే వున్నాయి. రెండో రౌండ్ ఎన్నికల్లో లీపెన్ పార్టీకి, పాపులర్ ఫ్రంట్‌కు మధ్య ఓట్లలో అంతరం మరింత తగ్గే అవకాశముంది. వచ్చే నాలుగైదు రోజులు ప్రచారం మరింత ఉధృతం కానుంది. పచ్చి మితవాద శక్తులు బలం పుంజుకోవడం పట్ల ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్, లిల్లీ, పారిస్ తదితర నగరాల్లో ఇప్పటికే నిరసనలు, ఆందోళనలను మొదలయ్యాయి.

## రాజకీయమంతా బిలియనీర్ల చేతుల్లోనే..!

ప్రపంచ దేశాలలో మనది ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థట. కానీ దేశ ప్రజలకు మాత్రం ఇక ఉచితలే గతిగా మిగిలాయి. ఐనా, ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని సాంఘిక సంక్షేమ పథకాలపై చేసే వ్యయం స్థూల జాతీయ ఉత్పత్తిలో కేవలం 1.5% మాత్రమే. ఫలితంగా మానవ అభివృద్ధిలో మన దేశం 191 ప్రపంచ దేశాల్లో 132 వ స్థానంలో ఉంది. మరోవైపు దశాబ్దాలుగా పెరుగుతూ వస్తున్న దేశీయ బిలియనీర్లు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల 18వ లోక్‌సభ ఎన్నికలలో 93 శాతం మంది ఎంపీలు కోటీశ్వరులు ఉన్నారు. మొత్తం 543 మంది ఎంపీలలో 504 మంది కోటీశ్వరులే గెలవడం జరిగింది. అర్థశాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ 1776 లోనే ప్రచురించిన 'వెల్త్ ఆఫ్ నేషన్స్' అనే గ్రంథంలో వ్యాపారస్తులు ప్రభుత్వాలను శాసించకూడదన్నారు. వ్యాపారస్తులను ఆర్థిక వ్యవస్థలను ప్రజలకు ఉపయోగపడే విధంగా చూసే బాధ్యతను ప్రభుత్వాలు చేపట్టాలి. చైనాలో కమ్యూనిస్టులు వ్యాపారస్తులను ముందుగా అధికారం నుంచి దించేశారు. వ్యాపారస్తులు దేశం వదిలి వెళ్లిపోయారు. తిరిగి వచ్చి చైనా స్టేట్ నియంత్రణకు లోబడి ఉత్పత్తులు కొనసాగించారని మరువరాదు. అందుకే చైనా నేడు పెట్టుబడిదారి దేశాలకు దీటుగా తన ఆర్థిక వ్యవస్థని నిలబెట్టుకుంది. అందుకే అగ్రగామి దేశంగా కూడా ఉంది. ప్రజా ఉపయోగ పెట్టుబడులు చేసేందుకు ప్రయత్నాలు చేయవలసింది ప్రభుత్వాలే..! ఆర్థిక వృద్ధితో ఆదాయాలు పెరుగుతూ ఉంటాయి. మన దేశ ఆర్థికభివృద్ధిలో ఎవరి ఆదాయాలు పెరుగుతున్నాయి? సంపన్నుల ఆదాయాలా లేదా పేదల ఆదాయాలా? ధనికుల ఆదాయాలు పెరిగే కొలది ఆదాయ అసమానతలు ఎక్కువవుతున్నాయి. అంటే వృద్ధి విధానాలు ధనికులకు ఉపయోగపడే విధంగా రూపకల్పన జరుగుతున్నాయని అర్థం. ఆర్థిక విధానాల రూపకల్పనలో ధనికుల భాగస్వామ్యం మాత్రమే ఉన్నది. ఇది డెమోక్రసీలో ఉండే ప్లూటోక్రషి పాలకులు ప్లూటోగ్రాట్స్‌గా మారువేషంలో ఉండడం ప్రజలకు తెలియదు. పాలకులు, ప్రభుత్వాలు మన కోసం ఉంటాయని వీరనుకుంటారు. 2023 నీతి ఆయోగ్ ప్రకారం దేశంలో 25 కోట్ల మంది పేదలు ఉన్నారు. మార్చి 2024 వరల్డ్ ఎనీక్వాలిటీ ల్యాబ్ అనే గ్లోబల్ పరిశోధన సంస్థ వారు పరిశోధన పత్రాన్ని ప్రచురించారు. ఇందులో 1922–2023 మధ్యకాలం భారతదేశంలోని ఆదాయ సంపదల అసమానతలు గురించి వివరంగా తెలియజేశారు. భారతదేశం బిలినియర్ల రాజ్యం వైపుగా పరుగులు తీస్తున్నారని తెలియజేశారు. ఈ ప్రపంచస్థాయి పరిశోధనా పత్రం ప్రకారం భారతదేశంలో ఉన్నత ఆదాయ వర్గం వారు ఒకే ఒక శాతం వారు దేశంలోని జాతీయ ఆదాయంలో 22.6% పొందగలుగుతున్నారు. ఇంకా చెప్పాలంటే 0.1 శాతం ధనికులు మన దేశ జాతీయ ఆదాయంలో 10% పొందుతున్నారు. ఇది ప్రపంచ దేశాల్లోనే ఎక్కువ. ఇక సంపద విషయానికొస్తే 2022-23లో ఒక శాతం ధనికుల దగ్గర 40.1 శాతం సంపద ఉన్నది. అల్పాదాయ వర్గాలైన పేదలు 50%, మధ్యతరగతి వర్గాల వారు 40 శాతం వీరి సంపద క్రమంగా తగ్గిపోతున్నది. పేదలు నిరుపేదలుగాను ధనికులు ధనవంతులుగాను మారుతున్నారు. అందుకే 80 కోట్ల పేద కుటుంబాలకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నారు. ఇది డెమోక్రసీనా లేక ప్లూటోక్రసీనా అని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ అనే సంస్థ సందేహం వెళ్లబుచ్చింది. బీజేపీ నుంచి గెలిచిన 240 మందిలో 227 మంది కోటీశ్వరులు. కాంగ్రెస్‌లో 92 మంది టీడీపీలో 16 మంది జేడీయులో 12 మంది కోటీశ్వరులుగా ఎంపీలుగా గెలిచారు. అంతేకాదు ముఖ్యంగా లోక్‌సభ సభ్యులు కోటీశ్వరులవుతున్నారు. వారి సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉన్నది. 2009లో 315 మంది, 2014లో 443, 2019లో 475, 2024లో 504 మంది కోటీశ్వరులుగా లోక్‌సభలో పెరిగారు. ఇలా పాలకుల ఆదాయాలు, ఆస్తులు గణనీయంగా దేశంలో పెరుగుతున్నాయి. సామాన్యులకు రాజకీయాలలో, మన ప్రజాస్వామ్యంలో చోటు లేదు. దేశంలో డెమోక్రసీని నడిపిస్తున్నది ప్లూటోక్రసీ. అందువల్ల ఇక ప్రజలు నిస్సహాయ స్థితిలోకి వెళుతున్నారు. 1990లో సరళీకృత ఆర్థిక విధానాలు చేపట్టినప్పుడు ఇద్దరే ఇద్దరు మన దేశంలో బిలియనీర్లు ఉండగా, వారి సంపద కేవలం 3.2 బిలియన్ డాలర్లు ఉండేది. 2012 నాటికి 46 మంది బిలియనీర్లు వారి సంపద విలువ 176.3 బిలియన్ డాలర్లకు చేరింది. 2023 నాటికి బిలియనీర్ల సంఖ్య 169కి పెరిగింది. వీరి సంపద విలువ 675 బిలియన్ డాలర్లు. నేడు 200 మంది బిలియనీర్లు ఉన్నారు. వీరి సంపద విలువ 954 బిలియన్ డాలర్లు. అంటే 80 లక్షల కోట్ల రూపాయల సంపద బిలియనీర్ల దగ్గర మాత్రమే ఉంది. మన దేశ జాతీయ ఆదాయం ప్రస్తుతం 272 లక్షల కోట్ల రూపాయలు. పెట్టుబడులు దేశానికి ఉపయోగపడే విధంగా ఉపాధి ఆదాయాలు కల్పించే విధంగా ఉండాలి. ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదు, పెట్టుబడిదారుడు కాదు. మరి ఆర్థిక విధానాల రూపకల్పన ఎవరు చేస్తారు? వస్తు సేవల ఉత్పత్తి కదా దేశ భవిష్యత్తును నిర్ణయించేది? ప్రజా ఉపయోగ పెట్టుబడులు చేసేందుకు ప్రయత్నాలు చేయవలసింది ప్రభుత్వాలే? పాలకులు మాత్రం బిలియనీర్లను నమ్ముకుని, దేశ సహజ సంపదను వారికి అప్పగించి తద్వారా దేశం అభివృద్ధి జరుగుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, మేము పాలించే వాళ్లమే కానీ వ్యాపారం చేసే వాళ్లం కాదని బాహాటంగా చెబుతున్నారు. పూర్వకాలంలో రాజుల్లాగా ప్రజలను పాలించేందుకు పూనుకున్నారు. అందుకే మన దేశంలో ఉన్నది డెమోక్రసీ కాదు ప్లూటో క్రసి. అందువలన భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి కాదు... బిడ్డ మాత్రమే.

# ఆరోగ్యంగా ఉండాలంటే పరగడుపున తినకూడనివి....?




ఆరోగ్యంగా ఉండాలి అంటే సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. కానీ కొంతమంది మాత్రం ఏది పడితే అది తింటూ లేనిపోని అనారోగ్య సమస్యలను ఏరి కోరి మరి తెచ్చుకుంటూ ఉంటారు. మరి ముఖ్యంగా చాలామంది ఉదయం లేచిన వెంటనే ఏం తినాలి ఏం తినకూడదు అన్న విషయాలను పట్టించుకోకుండా ఏదో ఒకటి తింటే చాలు అన్నట్టుగా తినేస్తూ ఉంటారు. అలా చేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. పరగడుపున ఏది పడితే అది తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పై అది తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. అందుకే ఉదయం పరగడుపున తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలని చెబుతున్నారు. మరి పరగడుపున ఎలాంటి ఆహారం తీసుకోవాలి? ఇలాంటి ఆహారం తినకూడదో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉదయం పరగడుపున తీసుకునే ఆహారం ఎప్పుడు ఈజీగా జిర్ణం అయ్యే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. ముఖ్యంగా పొద్దున్నే తీసుకునే ఆహారంలో పుల్లటి వస్తువులను తీసుకోకూడదు. ముఖ్యంగా పుల్లటి పండ్లను ఉదయం తినడం ఏమాత్రం మంచిది కాదు. పుల్లటి పండ్లలో యాసిడ్స్ ఎక్కువగా ఉండటం వల్ల ఎసిడిటీ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాని వల్ల కడుపులో అల్సర్స్ కూడా వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. ఇక ఉదయం పరగడుపున ఆహారం తీసుకునేటప్పుడు చాలామంది పచ్చి కూరగాయలను తింటూ ఉంటారు. అయితే ఇది కూడా అస్సలు మంచిది కాదు. ఈ విధంగా ఉదయం పచ్చి కూరగాయలు తినడం వల్ల పొత్తికడుపులో నొప్పి వస్తుందని వీటిలో ఫైబర్, అమైనో యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయని, దీనివల్ల అవి జీర్ణం కాకుండా, అనవసరమైన అజీర్ణ సమస్యలు వచ్చి పొత్తికడుపులో నొప్పిగా ఉంటుంది. అలాగే ఉదయం పరగడుపున పొరపాటున కూడా చాక్లెట్లను, క్యాండీలను తినకూడదు. చాక్లెట్లు, అది మన క్లోమంపై దుష్ప్రభావాన్ని చూపి భవిష్యత్తులో కాలేయాన్ని బలహీనం చేసే ప్రమాదం ఉంటుందని క్యాండీలు తినడం వల్ల, వీటిలో చక్కెర కంటెంట్ ఉండడం వల్ల ఇవి ఆరోగ్యాన్ని బాగా పాడుచేస్తాయి. ఇక ఉదయం పరగడుపున చాలామంది కాఫీలను, టీలను తాగుతూ ఉంటారు. అది కూడా ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు.

## పానీ పూరీతో క్యాన్సర్ ముప్పు....!



పానీ పూరీ కనపడితే చాలు నోరు ఊరుతుంది. కనీసం ఒక్కటైనా తింటే బాగుండు అనిపిస్తుంది. తినడం మొదలు పెడితే అప్పుడే ప్లేట్ తినేసామా అన్నట్లు ఉంటుంది. ఇక పానీ పూరీ లవర్స్ గురించి చెప్పాల్సిన పనే లేదు. ధర కూడా తక్కువే కాబట్టి ఫుల్ గా ఎంజాయ్ చేస్తుంటారు. ముఖ్యంగా అమ్మాయిలు, కాలేజీ స్టూడెంట్స్ ఎక్కువగా ఇష్టపడుతుంటారు. కానీ తాజాగా నిపుణులు వీరికి బ్యాడ్ న్యూస్ చెప్పారు. ఇందులో కలుస్తున్న కెమికల్స్ క్యాన్సర్ కారకాలుగా మారుతున్నాయని తెలిపారు. వీటిని తినడం వల్ల క్యాన్సర్ రిస్క్ పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. గోల్ గప్పా క్రేజ్ ఇండియా వైడ్ నెక్స్ట్ లెవల్ లో ఉండగా.. వరల్డ్ వైడ్ రీచ్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే పలు దేశాలకు వ్యాపించింది. అయితే ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం షాకింగ్ విషయాలు వెల్లడించారు. కర్ణాటకలో దాదాపు 20 శాంపిల్స్ పరీక్షించిన ఆఫీసర్లు.. వీటిలో 22శాతం క్యాన్సర్ కు కారణమయ్యే కెమికల్స్ ఉన్నట్లు గుర్తించారు. సేఫ్టీ స్టాండర్స్ మెయింటైన్ చేయడంలో వెండార్స్ పూర్తిగా ఫెయిల్ అయ్యారని వివరించారు. పానీ పూరీకి దూరంగా ఉంటూ హెల్త్ కాపాడుకోవాలని సూచించారు.

## ఉదయం లేచిన వెంటనే ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దవారు. ఆరోగ్యంగా ఉంటే కోట్ల సంపద మన చేతిలో ఉన్నట్లే అందుకే ఆరోగ్యంగా ఉండటానికి మంచి ఫుడ్ తీసుకోవడమే కాకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. కొందరు ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేస్తుంటారు. ఏదైనా సమస్య వస్తే చిన్నదేగా అని వదిలేస్తారు. కానీ చివరకు అదే పెద్ద సమస్యగా మారుతుంది. అందుకే కొన్ని విషయాల్లో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా కొంత మందికి ఉదయం లేచిన వెంటనే కొన్ని ఇబ్బందులు తలెత్తుతుంటాయి. తల నొప్పిగా అనిపిచడం, వికారం లాంటి సమస్యలు ఏర్పడుతాయి. అయితే వీటిని అస్సలే అశ్రద్ధ చేయకూడదంట. ఇవి ఆరోగ్యానికి చాలా ప్రమాదకర లక్షణాలు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇవి బ్రేయిన్ ట్యూమర్‌కి దారి తీసే అవకాశం ఉన్నదంట. కొంత మంది మాటి మాటికి తలనొస్తుంది అంటూ ఇబ్బంది పడుతారు. ముఖ్యంగా మెదడులో కణితి ఉంటే ఉదయం లేచిన వెంటనే లేజీగా అనిపించడం, వికారం, మతి మరపు, దృష్టిలోపం లాంటి సమస్యలు ఏర్పడుతాయంట. అయితే ఈ తల నొప్పి అనేది దీర్ఘకాలింగా ఉంటే మాత్రం తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలంట. చిన్నదేగా ఇది కామన్ సమస్య అని అస్సలే వదిలి వేయకూడదంట. ఉదయం వేళ తలనొప్పి మాత్రమే కాకుండా, వాంతులు,చూపు మందగించడం, వికారం, మూర్ఛ, బలహీనత వంటి ఏ లక్షణాలు కనిపించినా తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలంట.


## అందమైన మెరిసే చర్మం కావాలంటే...!

మామూలుగా అమ్మాయిలు అందమైన మెరిసే చర్మం కావాలని కోరుకోవడంతో పాటు అందుకోసం ఏవేవో ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. మెరిసే చర్మం కోసం రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్ లను కూడా ఉపయోగిస్తూ ఉంటారు. చర్మం అందంగా ఉండడం కోసం, చర్మ సౌందర్యం ప్రకాశించడం కోసం బ్యూటీ పార్లర్ లకు వెళ్లి వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తుంటారు. కేవలం బ్యూటీ పార్లర్లకు వెళ్లడం రకరకాల బ్యూటీ ప్రోడక్ట్ లను ఉపయోగించడం మాత్రమే కాకుండా అందమైన మెరిసే చర్మం కావాలి అంటే మీరు తినే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి అంటున్నారు వైద్యులు. ప్రోటీన్ ఉన్నమంచి ఆహారం, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా నిగారింపును సొంతం చేసుకుంటుంది. చర్మం అందంగా, నిగారింపును పొందాలంటే, ముడతలు పడకుండా ఉండాలంటే, చర్మం హైడ్రేటెడ్ గా ఉండాలంటే విటమిన్ ఏ అవసరం ఎంతైనా ఉంటుంది. మనం ఎండలోకి వెళ్ళినప్పుడు ఆ ఎండ ప్రభావం మన చర్మం పైన పడకుండా విటమిన్ ఏ కాపాడుతుంది. అలాగే చర్మం హైడ్రేటెడ్ గా ఉంచడంలో విటమిన్ ఏ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే మనం తీసుకునే ఆహారంలో విటమిన్ ఏ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఆకుకూరల్లో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్, చిలకడదుంప, ఆకుకూరలు, పాలు, గుమ్మడికాయ, టమాటో, బఠానీలు, అవకాడో, బీన్స్, చేపలు మొదలైన వాటిలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వీటిని మీరు ఆహారంలో భాగంగా చేసుకుంటే చర్మం అందంగా, ఆరోగ్యంగా మారుతుంది. చర్మం అందంగా ఉండాలంటే విటమిన్ సి అవసరం కూడా ఎంతైనా ఉంది. విటమిన్ సి చర్మ



కణాలు ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండే నారింజ, బత్తాయి, జామ, బొప్పాయి, ఉసిరికాయ, నిమ్మకాయ, బ్రోకలీ, టమోటా, క్యాప్సికం, క్యాలీఫ్లవర్, కివి పండు మొదలైన వాటిని ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల చర్మం ఆరోగ్యంగా, అందంగా ఉంటుంది. అలాగే చర్మం పొడిబారినట్టు ముడతలు పడినట్లు కనిపించకుండా ఉండాలని అంటే మీ ఆహారంలో విటమిన్ ఈ చేర్చుకోవాలి. పిస్తా, బాదం ,అక్రోట్, పల్లీలు వంటి నట్స్ లో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజు మనం మొలకలను ఆహారంగా తీసుకుంటే కూడా విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తుంది. చర్మంలో ఆరోగ్యకరమైన కొవ్వులు తగ్గితే చర్మం వయసు పెద్దగా కనిపిస్తుంది. అందుకే ఎప్పుడూ ఎప్పటికప్పుడు మన ఆహారంలో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ లతోపాటు ఒమేగా ఫ్యాటీ ఆసిడ్స్ ను ఇచ్చే ఆహారాన్ని కూడా తీసుకోవాలి. చర్మం మృదువుగా అవుతుంది. తీసుకోవలసిన ఆహారాన్ని సరిగ్గా తీసుకోకుండా, బయట ఎన్ని పూతలు పూసినప్పటికీ చర్మ ఆరోగ్యం మెరుగు పడదు.

## కరివేపాకు మొక్కను పెంచుకుంటున్నారా...



మామూలుగా చాలామంది వాస్తు ప్రకారంగా ఇంట్లో ఎన్నో రకాల మొక్కలను పెంచుకుంటూ ఉంటారు. వాస్తు ప్రకారం ఇండోర్ మొక్కలు అవుట్డోర్ మొక్కలను కూడా పెంచుకుంటూ ఉంటారు. మీరు కొన్ని రకాల మొక్కలు నాటేటప్పుడు వాటికి సరైనది చేయించుకోవడం చాలా మంచిది. ఇలా చేయడం వలన ఆ ఇంట్లో సుఖ సంతోషాలు నెలకొంటాయి. లక్ష్మీదేవి అనుగ్రహంతో సిరి సంపదలతో జీవిస్తారు. ఈ నేపద్యంలో వంటల్లో విరివిగా ఉపయోగించే ఔషధాల గని కరివేపాకు మొక్కను ఇంట్లో పెంచుకోవడానికి సరైన స్థలం ఉందని మనలో చాలామందికి తెలియదు?మరి వాస్తు శాస్త్ర ప్రకారం కరివేపాకు మొక్కలు ఇంట్లో ఏ దిశలో నాటాలి?ఎలాంటి దిశలో నాటితే ఎలాంటి ఫలితాలు కనిపిస్తాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. కరివేపాకు మొక్కను నాటడానికి అనువైన దిశ ఇంటికి పడమర దిశ. ఈ దిశను చంద్రుడి దిశగా కూడా చెబుతారు. కాబట్టి కరివేపాకు మొక్కను పెంచుకోవడానికి అనువైన ప్రదేశం పడమర. ఇక్కడ ఈ మొక్కను పెంచుకోవడం వలన శుభ ఫలితాలను ఇస్తుంది. అనేకాదు నెగెటివ్ ఎనర్జీ తొలగి ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుంది. అలాగే కరివేపాకు మొక్కను పెంచుకుంటున్న ప్రాంతలోకి మురికి నీరు పారుదల లేకుండా చూసుకోవాలి. సింక్ నుంచి వృధా నీరు పోయే ప్రాంతంలో పొరపాటున కూడా కరివేపాకు నాటవద్దు. కరివేపాకు మొక్కకు చీడ పట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గొంగళి పురుగులు వంటివి పట్టకుండా మొక్క ఆరోగ్యంగా పెరిగేలా తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఎప్పుడైనా చీడ పట్టినట్లు కనిపిస్తే ఆ భాగాన్ని వెంటనే తొలగించడం ఉత్తమం. అలాగే ఇంట్లో ఉన్న కరివేపాకు చుట్టూ ఎండిపోయిన, చీడ పట్టిన ఆ ప్రభావం ఇంట్లో నివసించే కుటుంబ సభ్యులపై తప్పనిసరిగా పడుతుంది. ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగుతాయి. ఇంటి సామరస్య వాతావరణానికి విఘాతం ఏర్పడుతుంది. కరివేపాకు చెట్ల పక్కన కొన్ని రకాల చెట్లను పొరపాటున కూడా పెంచవద్దు. ముఖ్యంగా చింత చెట్టు కరివేపాకు చెట్టు పక్కపక్కన పెంచుకోవద్దు.

## గర్భిణీలు కోడిగుడ్లు తినవచ్చా..?

కోడిగుడ్డు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది అన్న విషయం మనందరికీ తెలిసిందే. దీనిని తరచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి. చిన్నపిల్లల నుంచి ముసలి వారి వరకు ప్రతి ఒక్కరు కూడా కోడిగుడ్డని తీసుకోవచ్చు. ఇందులో అధిక పోటీన్లు, క్రొవ్వుకలతో పాటు ఎన్నో రకాల విటమిన్ ఖనిజాలు లభిస్తాయి. చాలా మంది కోడిగుడ్డును వివిధ రూపాల్లో తీసుకుంటూ ఉంటారు. కానీ ఉడకపెట్టిన గుడ్డు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది అంటున్నారు వైద్యులు. ఇలా ఉడకపెట్టిన కోడిగుడ్డు తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. ఒక రోజులో ఎక్కువ గుడ్లు తింటే శరీరంలో కొవ్వు పెరిగే అవకాశం ఉంటుంది. అయితే చాలామంది గర్భిణీ స్త్రీలు కోడిగుడ్డు తినవచ్చా లేదా అని సందేహపడుతూ ఉంటారు. మరి ఈ విషయం గురించి ఇప్పుడు మనం




తెలుసుకుందాం.. గర్భిణీలు గుడ్లు తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. గుడ్లలో ప్రోటీన్లతో పాటుగా, విటమిన్ బి 12, ఒమేగా -3 ఫ్యాటీ ఆమ్లాలు, రాగి, మెగ్నీషియం, సెలీనియం వంటి ఎన్నో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి.

## కీర దోసకాయ తింటున్నారా....?



కీర దోసకాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికి తెలిసిందే. మిగతా సీజన్ లతో పోల్చుకుంటే వేసవిలో ఈ కీరదోసకాయలు ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. వైద్యులు కూడా వేసవి కాలంలో కీర దోసకాయలు తినమని చెబుతూ ఉంటారు. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఇది మన శరీరాన్ని డిహైడ్రేషన్ కాకుండా జాగ్రత్త పడేలా చేస్తుంది. కాగా కీర దోసకాయ తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. కీరా అనేక పోషకాలను కలిగి ఉంటాయి. కీర దోస తింటే శరీరంలో జీవక్రియ కూడా సక్రమంగా జరుగుతుంది. అలాగే కీరదోసలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధక సమస్యను రాకుండా చేస్తోంది. అలాగే మన శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్లను కూడా బయటకు పంపిస్తుంది. కీర దోసలో విటమిన్ కె ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంపొందించడం లో ఎముకలు పటుత్వాన్ని కోల్పోకుండా కాపాడటంలోనూ ఉపయోగపడుతుంది. అలాగే కీరదోసకాయలో లారిసెరిసినాల్, పినోరేసినాల్, సెకోయుసోరిసినాల్, అనే లిగ్నన్లు అండాశయ, గర్భాశయ ప్రోస్టేట్ క్యాన్సర్లను నివారించడంలో ఎంతో బాగా ఉపయోగ పడతాయి. అదేవిధంగా కీరదోసలో ఉండే విటమిన్లు బ్లడ్ ప్రెజర్‌ను తగ్గించి రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తాయి. దీనిలో ఉండే విటమిన్ బి తలనొప్పిని వెంటనే తగ్గించి ప్రశాంతంగా ఉండేలా ఉపయోగపడుతుంది. కీర దోసను జ్యూస్‌గా చేసుకుని తాగడం వల్ల కడుపులో పుండ్లు రాకుండా ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో కీరదోసను తీసుకోవడం వల్ల దాహం తక్కువగా ఉంటుంది.



## దర్జాగా ఫొటోలకు పోజులిచ్చిన తాప్సీ పన్ను అందాల విందు

# బర్త్ డే గిఫ్ట్ అంటే ఇది.. రాంచరణ్-ఉపాసనకు జానీ మాస్టర్ కృతజ్ఞతలు

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో చాలా మంది సెలబ్రిటీలకు మెగా ఫ్యామిలీతో మంచి అనుబంధం ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇండస్ట్రీ వ్యక్తులతో సూపర్ బాండింగ్ కొనసాగించే వ్యక్తుల్లో చిరంజీవి, రాంచరణ్ గురించి ప్రముఖంగా చెప్పుకోవాలి. తాజాగా పాపులర్ కొరియోగ్రఫర్ జానీ మాస్టర్ పట్ల ఉన్న తమకున్న గౌరవాన్ని చాటుకొని వార్తల్లో నిలిచారు రాంచరణ్, ఉపాసన దంపతులు. ఇటీవలే తన బర్త్ డే సందర్భంగా జానీ మాస్టర్‌ను మెగాస్టార్ చిరంజీవి నివాసానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తనకు ఇచ్చిన ఆతిథ్యం గురించి జానీ మాస్టర్ ప్రస్తావిస్తూ.. సరైన సమయంలో సహాయం చేసేవాడు దేవుడు. గ్లోబర్ స్టార్ రాంచరణ్ నుంచి నాకు ఆహ్వానం రావడం.. పుట్టినరోజు నాపై చూపించిన ప్రేమ పట్ల ఉప్పొంగిపోయాను. చిరంజీవి ఆశీర్వాదం, రాంచరణ్-ఉపాసన మాటలు మనస్సుకు హత్తుకున్నాయి. నేను ఇదివరకు అడిగిన సహాయాన్ని గుర్తుంచుకుని, రాంచరణ్-ఉపాసన దంపతులు మా డ్యాన్సర్ యూనియన్ టీఎఫ్‌టీటీడీఏలో 500కు పైగా కుటుంబాలకు హెల్త్ ఇన్సూరెన్స్ అందేలా అండగా నిలుస్తామన్నారు. అడిగిన సహాయాన్ని గుర్తు పెట్టుకొని.. ఇచ్చిన మాటకు విలువనిస్తూ అన్ని కుటుంబాలను చేరదీయడం మామూలు విషయం కాదు. మా అందరి మనసులో కృతజ్ఞతా భావం ఎప్పటికీ ఉంటుందని సోషల్ మీడియా ద్వారా అందరితో సుదీర్ఘ సందేశాన్ని షేర్ చేసుకున్నాడు జానీ మాస్టర్.



## అప్పటిదాకా నో షూటింగ్స్..

# పవన్ కల్యాణ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

టాలీవుడ్ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవలే ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించారని తెలిసిందే. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఓ వైపు అధికారులతో వరుస సమీక్షలు చేస్తూనే.. మరోవైపు జనాలతో మమేకమవుతూ సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు పెరుగడంతో పవన్ కల్యాణ్ ఇంతకీ సినిమా షూటింగ్స్ కు హాజరవుతారా..? లేదా..? అంటూ డైలామాలో పడిపోయారు అభిమానులు. ఏదైనా అప్‌డేట్ వస్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు క్లారిటీ ఇచ్చారు పవన్ కల్యాణ్. పిఠాపురం వారాహి సభలో పవన్ కల్యాణ్ ఆసక్తికర కామెంట్స్ చేసి సినిమాలకు సంబంధించి ప్లాన్ ఎలా ఉండబోతుందో చెప్పారు. పవన్ కల్యాణ్ ప్రసంగిస్తుంటే మధ్యలో అందరూ ఓజీ.. ఓజీ అంటూ అరవడం మొదలుపెట్టారు. అయితే జనాలు ఏమంటున్నారో అర్థం కాకపోవడంతో పక్కనే ఉన్న వారిని అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్.. తనదైన స్టైల్‌లో ఫన్నీగా ఓజీ సినిమానా..? అని అడిగాడు. ఆ వెంటనే జనాలంతా కేరింతలు కొట్టారు. ప్రస్తుతం సినిమాలు తీసే సమయం ఉందా..? మీకు మాటిచ్చాను కాబట్టి మూడు నెలలు సినిమా షూటింగ్స్ పెట్టుకోను. ఆంధ్రాలో రోడ్డు వేసిన తర్వాత.. గుంతలు పూడ్చిన తర్వాత షూటింగ్స్‌కు వెళ్తానని చెప్పారు పవన్ కల్యాణ్. కుదిరినప్పుడల్లా 2,3 రోజులు షూటింగ్‌కు వెళ్తా. నిర్మాతలకు కూడా క్షమాపణలు చెప్పానన్నారు. ఈ లెక్కన పవన్ కల్యాణ్ షూటింగ్‌లో జాయిన్ కావాలంటే మరో మూడు నెలలు ఆగాల్సిందేనన్నమాట.



## బిగ్ స్క్రీన్లను బద్దలు కొట్టేందుకు రెడీ..

# ధనుష్ రాయన్ ఈవెంట్ వివరాలివే

ఎప్పుడూ ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ అభిమానులను ఊపిరాడకుండా చేస్తున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్. ఇప్పటికే బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన ధనుష్ త్వరలోనే రాయన్‌గా సందడి చేయబోతున్నాడు. స్వీయ దర్శకత్వంలో ధనుష్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. నార్త్ మద్రాస్ బ్యాక్ డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో జులై 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ప్రచార కార్యక్రమాలు కూడా మొదలు పెట్టింది రాయన్ టీం. తాజాగా రాయన్ ప్రమోషన్స్ స్పీడందుకున్నాయి. రాయన్ బిగ్ స్క్రీన్లను బద్దలు కొట్టేందుకు వస్తున్నాడు. రాయన్ ఆడియో లాంచ్ జులై 6న గ్రాండ్‌గా నిర్వహించనున్నారు. చెన్నైలోని శ్రీరామ్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఈవెంట్ జరుగనుంది. దీనిపై మేకర్స్ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఇప్పటికే రాయన్ ఫస్ట్ లుక్‌తోపాటు ఎస్‌జే సూర్య, హీరో ధనుష్ స్టన్నింగ్ లుక్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈవెంట్‌లో ఈ మూవీ థర్డ్ సింగిల్‌ను కూడా లాంచ్ చేయనున్నారట. రాయన్‌లో అపర్ణ బాలమురళి, దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, విష్ణువిశాల్, కాళిదాస్ జయరామన్, సందీప్ కిషన్, సెల్వ రాఘవన్ కీ రోల్స్ చేస్తున్నారు. డీ50వగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగులో ఏసియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పీ రిలీజ్ చేయనుంది.



## బాక్సాఫీస్ ప్రాభాస్ ఊచకోత...

# 700 కోట్లతో దూసుకుపోతున్న "కల్కి"

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన మైథలాజికల్ సైన్స్ ఫిక్షన్ చిత్రం కల్కి 2898 AD. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో దూసుకుపోతుంది. ఇప్పటి వరకు 700 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇదే విషయాన్ని మేకర్స్ తాజా పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు దీపికా పదుకొణె, దిశా పటానీ కథానాయికలుగా నటించగా, యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, బిగ్ బి అమితాబ్ బచ్చన్, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్, శోభన, మాళవిక నాయర్, విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ భారీ బడ్జెట్ చిత్రానికి సంతోష్ నారాయణన్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. లాంగ్ రన్ లో ఈ సినిమా మరింత వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు.



# ఫార్మా షేర్లు కోలుకుంటున్నాయ్........!



ఫార్మా కంపెనీలపై స్టాక్‌మార్కెట్ మదుపరుల్లో మళ్లీ ఆసక్తి కనిపిస్తోంది. కొవిడ్-19 ముంచుకొచ్చినప్పుడు, మందులకు విపరీతమైన గిరాకీ ఏర్పడటంతో ఫార్మా కంపెనీలు అధిక అమ్మకాలు, లాభాలు నమోదు చేశాయి. ఫలితంగా ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి ఫార్మా కంపెనీల షేర్ల ధరలు అప్పట్లో పెరగడంతో, వాటి మార్కెట్ విలువ అనూహ్యంగా అధికమైంది. కొవిడ్-19 పరిణామాలు ముగిశాక, ఫార్మా కంపెనీల ఆదాయాలు తగ్గడంతో, వాటి షేర్ల ధరలూ పతనం అయ్యాయి. గరిష్ఠ స్థాయి నుంచి సగానికి షేర్ల ధరలు క్షీణించాయి. తదుపరి స్టాక్‌మార్కెట్ సూచీలు సరికొత్త గరిష్ఠ స్థాయులను తాకుతుంటే, బ్యాంకింగ్, ఫైనాన్స్, రక్షణ, ఇంధన రంగాల కంపెనీల షేర్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నట్లుగా పెరిగిపోయాయి. ఫార్మాలో కొన్ని కంపెనీల షేర్లు మినహా, అత్యధిక కంపెనీల షేర్లు గత రెండేళ్లుగా నేలచూపులు చూస్తూ ఉండిపోయాయి. పరిస్థితులు అనుకూలిస్తున్నందునే ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. ఫార్మా కంపెనీలకు పరిస్థితులు అనుకూలిస్తున్నందున, ఈ షేర్లపై మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. కొనుగోళ్లు వస్తున్నందున, ఆయా కంపెనీల షేర్ల ధరలు పెరుగుతూ, మళ్లీ గరిష్ఠ స్థాయులను చేరుకుంటున్నాయి. డాక్టర్ రెడ్డీస్, దివీస్ లేబొరేటరీస్, అరబిందో ఫార్మా, నాట్కో ఫార్మా, జేబీ కెమికల్స్, గ్లాండ్ ఫార్మా, సువెన్ ఫార్మా, వోఖార్ట్, ఆర్చిడ్ ఫార్మా, బయోకాన్, న్యూల్యాండ్ ల్యాబ్స్.. షేర్లే దీనికి ఉదాహరణ. ఇతర రంగాలతో పోల్చితే ఫార్మా కంపెనీల షేర్ల ధరలు తక్కువగా ఉండటం రిస్కు- రివార్డు నిష్పత్తి సానుకూలంగా కనిపించడం, సమీప భవిష్యత్తులో వృద్ధి అవకాశాలు కనిపించడం వంటివి మదుపర్ల ఆసక్తికి కారణం. మనదేశం నుంచి మందుల ఎగుమతులు పెరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మందుల ఎగుమతులు 30 బిలియన్ డాలర్లను మించుతాయని అంచనా. సీడీఎంఓ (కాంట్రాక్టు అభివృద్ధి, ఉత్పత్తి) అవకాశాలూ ఫార్మా కంపెనీలకు అధికంగా లభిస్తున్నాయి. ఇటీవల భారత ఔషధ నియంత్రణ మండలి దాదాపు 98 బయోసిమిలర్ ఔషధాలకు అనుమతి ఇచ్చింది. దీనికి తోడు 2030 నాటికి 130 బిలియన్ డాలర్ల మార్కెట్ కలిగిన మందులకు అమెరికా, కెనడా, యూకే..తదితర దేశాల్లో పేటెంట్ గడువు తీరనుంది.

# జియో, ఎయిర్‌టెల్ కొత్త టారిఫ్‌లు.....

న్యూఢిల్లీ : టెలికాం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్ మొబైల్ ప్లాన్ ధరలను సవరించాయి. పెరిగిన ధరలు జులై 3 నుంచి అంటే..జులై 2 అర్ధరాత్రి నుంచే అమల్లోకి రానున్నాయి. ఈలోపు రీఛార్జి చేసుకున్న వారికి పాత ధరలే వర్తిస్తాయి. కొత్త ధరలు అమల్లోకి రాకమునుపే వార్షిక ప్లాన్ రీఛార్జి చేసుకుంటే సుమారు రూ.600 మేర ఆదా చేసుకోవచ్చు. మూడు నెలలకు రీఛార్జి చేసినా రూ.130 మేర ఆదా అవుతుంది. జియో రూ.2999కే వార్షిక ప్లాన్‌ను అందిస్తోంది. జులై 3 నుంచి ఈ ప్లాన్ ధర రూ.3599కి పెరగనుంది. ఈ ప్లాన్ కింద రోజుకు 2.5జీబీ డేటా, అపరిమిత కాల్స్ వంటి ప్రయోజనాలు లభిస్తాయి. జియోలో ప్రస్తుత ప్లాన్ యాక్టివేట్‌లో ఉన్నా మరో రీఛార్జి చేసుకుంటే.. ఆ ప్లాన్ గడువు ముగియగానే తర్వాతి ప్లాన్ ఆటోమేటిక్‌గా యాక్టివేట్ అవుతుంది. అంతవరకు ఈ ప్లాన్ క్యూలో ఉ ంటుంది. నిర్దేశిత గడువులోగా రీఛార్జి చేసుకున్నారు కాబట్టి పాత ఛార్జీలే వర్తిస్తాయి. దీంతో పాటు సోనీలివ్ం జీ5 ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌తో రూ.3662 ప్లాన్ (రోజుకు 2.5 జీబీ), ఫ్యాన్‌కోడ్ సబ్‌స్క్రిప్షన్‌తో రూ.3333 (2.5జీబీ), కేవలం సోనీ లివ్ సబ్‌స్క్రిప్షన్‌తో రూ.3226 (2 జీబీ), కేవలం జీ5 సబ్‌స్క్రిప్షన్‌తో రూ.3225 (2జీబీ), ప్రైమ్ వీడియో సబ్‌స్క్రిప్షన్‌తో రూ.3227 (2జీబీ), డిస్నీప్లస్ హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌తో రూ.3178 (2జీబీ) వార్షిక ప్లాన్‌లను జియో అందిస్తోంది. ఇవి కాకుండా ప్రైమ్ వీడియో, హాట్‌స్టార్ వంటి 15 ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లతో కూడిన రూ.4498 ప్లాన్ కూడా జియో ప్రీ పెయిడ్‌లో అందుబాటులో ఉంది. ఎయిర్‌టెల్ రోజుకు 2జీబీ డేటా, అపరిమిత కాల్స్‌తో జియో తరహాలోనే రూ.2999కే వార్షిక ప్లాన్ అందిస్తోంది. జులై 3 తర్వాత ఈ ప్లాన్ ధర రూ.3,599కి చేరనుంది.

ఇది కాకుండా రోజుకు 2.5 జీబీ డేటా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ప్రయోజనాలతో రూ.3359 వార్షిక ప్లాన్ అందిస్తోంది. కేవలం వ్యాలిడిటీ మాత్రమే కోరుకునే వారి కోసం రూ.1799 ప్లాన్ అందుబాటులో ఉంది. ఈ ప్లాన్‌తో ఏడాది మొత్తానికి 24జీబీ డేటా మాత్రమే లభిస్తుంది.





# అమ్మకాల్లో మందగమనం...!




న్యూఢిల్లీ : దేశంలో విద్యుత్ వాహనాల అమ్మకాల్లో మందగమనం చోటు చేసుకుంది. ప్రస్తుత ఏడాది జూన్‌లో ఇవి కార్లు, ద్విచక్ర వాహన విక్రయాలు 1,06,081 యూనిట్లకు తగ్గాయి. ఇంతక్రితం నెల మేలో 1,23,704 యూనిట్ల అమ్మకాలతో పోల్చితే 14 శాతం క్షీణత నమోదయ్యింది. కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖకు చెందిన వాహన్ పోర్టల్‌లోని డేటా ప్రకారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు 8,39,545 విద్యుత్ వాహనాలు అమ్ముడయ్యాయి. మొత్తం వాహన విక్రయాల్లో ఈ సంఖ్య 6.69 శాతంగా ఉ ంది. ఇవి అమ్మకాల్లో ద్విచక్ర వాహనాల వాటా 57 శాతంగా నమోదయ్యింది. గతేడాది విద్యుత్ ద్విచక్ర వాహనాలకు ఇచ్చే సబ్సిడీని ప్రభుత్వం భారీగా కుదించింది. గరిష్ఠంగా ఇచ్చే సబ్సిడీని రూ.60వేల నుంచి రూ.22,500కు కోత పెట్టింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో మరోసారి విద్యుత్ వాహనాలకు ఇచ్చే సబ్సిడీని సగానికి తగ్గించింది. ఫేమ్-2 స్థానంలో కొత్తగా విద్యుత్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. ద్విచక్ర వాహనానికి గరిష్ఠంగా ఇచ్చే సబ్సిడీని ఏకంగా రూ.10వేలకే పరిమితం చేసింది. త్రిచక్ర వాహనాల సబ్సిడీలోనూ కోత పెట్టింది. ఈ ప్రభావం ద్విచక్ర ఇవి కంపెనీలపై తీవ్రంగా పడిందని ఆ వర్గాలు తెలిపాయి. అనివార్యంగా ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొన్నాయి. దీంతో అమ్మకాలపై ప్రతికూల ప్రభావం పడింది.

# జూన్‌లో కార్ల విక్రయాలు 4% పెరిగాయ్...!



న్యూఢిల్లీ : ప్రయాణికుల వాహన (పీవీ- కార్లు, ఎస్‌యూవీలు, వ్యాన్లు) టోకు విక్రయాలు గత నెలలో 4% పెరిగాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరీ అధికంగా ఉ ండటంతో, విక్రయాలపై ప్రభావం పడినట్లు కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. 2023 జూన్‌లో 3,28,710 పీవీలు విక్రయమవ్వగా, 2024 జూన్‌లో 3.67% వృద్ధితో 3,40,784కు చేరాయి. అయితే విద్యుత్తు వాహనాల విక్రయాలు మాత్రం ఈ ఏడాది మే నాటి 1,23,704తో పోలిస్తే 14% తగ్గి 1,06,081కు పరిమితమయ్యాయి. అయితే 2023 జూన్‌తో పోలిస్తే మాత్రం ఈవీల అమ్మకాలు 20% పెరిగాయి. ఈవీలపై ప్రభుత్వ ప్రోత్సాహకాలు తగ్గడానికితోడు కొనుగోలుదార్లు ఇంధనం, విద్యుత్తుతో నడిచే హైబ్రిడ్ వాహనాలకు మొగ్గుచూపడం ఇందుకు కారణమని వివరిస్తున్నారు. మార్కెట్ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా దేశీయ విక్రయాలు 1,33,027 నుంచి 3% పెరిగి 1,37,160కి చేరాయి. చిన్న కార్లయిన ఆల్టో, ఎస్-ప్రెసో విక్రయాలు 14,504 నుంచి 9,395కు పరిమితమయ్యాయి. కాంపాక్ట్ విభాగంలోని బాలెనో, సెలెరియో, డిజైర్, ఇగ్నిస్, స్విఫ్ట్, టూర్ ఎస్, వ్యాగన్‌ఆర్ కార్ల విక్రయాలు 64,471 నుంచి 64,049కు తగ్గాయి. యుటిలిటీ విభాగంలోని బ్రెజా, గ్రాండ్ విటారా, ఎర్టిగా, ఎక్స్ఎల్ 6 విక్రయాలు 43,404 నుంచి 52,373కు పెరిగాయి. దేశ వ్యాప్తంగా 37-38 రోజులకు సరిపోయేలా నిల్వలు డీలర్ల వద్ద ఉన్నట్లు మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి (మార్కెటింగ్, విక్రయాలు) పార్థో బెనర్జీ వెల్లడించారు. అయితే విద్యుత్తు వాహనాల విక్రయాలు మాత్రం ఈ ఏడాది మే నాటి 1,23,704తో పోలిస్తే 14% తగ్గి 1,06,081కు పరిమితమయ్యాయి. అయితే 2023 జూన్‌తో పోలిస్తే మాత్రం ఈవీల అమ్మకాలు 20% పెరిగాయి. ఈవీలపై ప్రభుత్వ ప్రోత్సాహకాలు తగ్గడానికితోడు కొనుగోలుదార్లు ఇంధనం, విద్యుత్తుతో నడిచే హైబ్రిడ్ వాహనాలకు మొగ్గుచూపడం ఇందుకు కారణమని వివరిస్తున్నారు. హ్యుందాయ్ మోటార్ ఇండియా దేశీయ విక్రయాలు 50,001 నుంచి 50,103కు పెరిగాయి. టాటా మోటార్స్ ప్రయాణికుల వాహన (విద్యుత్ వాహనాలతో కలిపి) దేశీయ విక్రయాలు 47,359 నుంచి 8% తగ్గి 43,624కు పరిమితమయ్యాయి.

# విజయ్ మాల్యాపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ



**ముంబై :** పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాపై ముంబై ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కి సంబంధించిన రూ.180 కోట్ల రుణం ఎగవేత కేసులో సీబీఐ స్పెషల్ కోర్టు జడ్జి నాయక్ నింబాల్కర్ జూన్ 29న ఈ వారెంట్ జారీ చేశారు. రుణం ఎగవేత కేసులో సీబీఐ సమర్పించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకున్నామని, అదేవిధంగా అతడి స్టేటస్ 'పరారీలో ఉన్న వ్యక్తి' కావడంతో ఈ నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. కాగా ఈ కేసుపై సీబీఐ విచారణ జరుపుతోంది. ప్రస్తుతం మూతపడిన కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కంపెనీ ప్రమోటర్ ఉద్దేశపూర్వకంగానే రుణాన్ని ఎగవేసిందని, ప్రభుత్వ ఆధీనంలోని బ్యాంకుకు ఏకంగా రూ.180 కోట్లకు పైగా మొత్తాన్ని చెల్లించకుండా నష్టాన్ని కలిగించారని సీబీఐ చెబుతోంది. కాగా 2007 నుంచి 2012 మధ్య కాలంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నుంచి కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాలు పొందింది. కానీ తిరిగి చెల్లించలేదు. దీంతో సీబీఐ మోసం కేసు నమోదు చేసింది. మనీల్యాండరింగ్ కేసుల్లో విజయ్ మాల్యా పరారీలో ఉన్నాడంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విజయ్ మాల్యా ప్రస్తుతం లండన్‌లో ఉంటున్నాడు.

ప్రస్తుతం మూతపడిన కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కంపెనీ ప్రమోటర్ ఉద్దేశపూర్వకంగానే రుణాన్ని ఎగవేసిందని, ప్రభుత్వ ఆధీనంలోని బ్యాంకుకు ఏకంగా రూ.180 కోట్లకు పైగా మొత్తాన్ని చెల్లించకుండా నష్టాన్ని కలిగించారని సీబీఐ చెబుతోంది. కాగా 2007 నుంచి 2012 మధ్య కాలంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నుంచి కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాలు పొందింది. కానీ తిరిగి చెల్లించలేదు.


# ఘనంగా స్టేట్ బ్యాంక్ దినోత్సవం

దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ 69వ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) కార్యాలయంలోనూ పలు సామాజిక కార్యక్రమాలను చేపట్టారు. బ్యాంక్ దినోత్సవం సందర్భంగా పలు చోట్ల చెట్లను నాటడంతో పాటుగా పలు కాంపిటీషన్‌ల్లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. అదే విధంగా ఎస్‌బిఐ ఎల్‌హెచ్‌ఒలో డాక్టర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో తమకు 2 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నారన్నారు. రాష్ట్రానికి లీడ్ బ్యాంక్‌గా ఉ ండటంతో పాటుగా తమకు 1321 శాఖలు ఉన్నాయన్నారు. బ్యాంక్ డే సందర్భంగా ఐదు ఎన్‌జిఒలకు దాదాపు రూ.50 లక్షల వరకు విలువ చేసే వాహనాలను అందజేశారు.




సహృదయ ఓల్డ్ ఏజ్ హోం, హెవెన్స్ హోమ్ సొసైటీ, వివేకనంద సంఘం, సత్య హరిచంద్ర ఫౌండేషన్, చెరిష్ ఫౌండేషన్‌లకు మద్దతును అందించారు.

# బోయింగ్ భారీ డీల్.....!




స్పిరిట్ ఏరోసిస్టమ్స్‌ను.. బోయింగ్ సంస్థ సుమారు రూ.39 వేలకోట్లకు కొనుగోలు చేయనుంది. దీనికోసం సంస్థ నెల రోజులుగా చర్చలు జరుపుతోంది. ఈ చర్చలు ముగిసిన తరువాత..రెండు కంపెనీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. దీంతో బోయింగ్ సంస్థ స్పిరిట్ ఏరోసిస్టమ్స్ కొనుగోలును ధ్రువీకరించింది. బోయింగ్ సంస్థ కొనుగోలు చేసిన ఈక్విటీ వాల్యూ 4.7 బిలియన్ డాలర్లు కాగా.. ఒక్కో షేరుకు 37.25 డాలర్లు. డీల్ మొత్తం విలువ సుమారు 8.3 బిలియన్ డాలర్లు అని తెలుస్తోంది. ఇందులో ఇందులో స్పిరిట్ చివరిగా నివేదించిన నికర రుణం కూడా ఉందని ఏరోస్పేస్ పేర్కొంది.

# యాపిల్ కీలక ప్రకటన..
## ఐఫోన్ 16లో గూగుల్ జెమినీ!




యాపిల్ కంపెనీ తన ఐఫోన్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లను మెరుగుపరచడానికి కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించనుంది. గూగుల్ జెమినీ ఏఐని ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్ లైనప్‌తో సహా దాని తర్వాతి తరం ప్లాట్‌ఫారమ్‌లలోకి అనుసంధానం చేయడం కోసం యూఎస్ బేస్డ్ టెక్ దిగ్గజం గూగుల్‌తో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.గతంలో ఏఐ కోసం యాపిల్ కంపెనీ మెటాతో చర్చలు జరిపింది. ఈ చర్చలు విఫలం కావడంతో.. సంస్థ గూగుల్ జెమిని కోసం ప్రయత్నాలు మొదలు పెట్టింది. అనుకున్నవన్నీ సవ్యంగా జరిగితే.. ఐఫోన్ 16లో గూగుల్ జెమినీ అందుబాటులో రానుంది. ఆ తరువాత యాపిల్ ఫోన్‌లు అన్నీ కూడా గూగుల్ జెమినీ ఏఐ పొందే అవకాశం ఉందని సమాచారం. యాపిల్ గూగుల్ జెమినినీ ఆన్‌బోర్డ్ చేసినట్లయితే.. ఐఓఎస్, మ్యాక్‌ఓఎస్ వినియోగదారులు ఇద్దరూ కూడా ఈ మూడు చాట్‌బాట్‌లను ఉపయోగించుకోవచ్చు. అయితే యాపిల్ యూజర్ ఏది ఉపయోగించుకోవాలో అనే విషయాన్ని ముందుగానే నిర్ధారించుకోవచ్చు. కాబట్టి యూజర్ ఇష్టానుసారంగానే ఏ ఇంటెలిజెన్స్ అయినా ఉ పయోగించుకోవచ్చు. జూన్‌లో యాపిల్ యాన్యువల్ డెవలపర్ ఫోకస్డ్ ఈవెంట్.. వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్‌లో తన సొంత ఏఐ ఫీచర్ల సూట్‌ను ఆవిష్కరించింది. దీనిని సమిష్టిగా యాపిల్ ఇంటెలిజెన్స్ అని పిలుస్తారు. ఇది ప్రస్తుతానికి ఐఫోన్ 15 ప్రో, ప్రో మ్యాక్స్ కోసం మాత్రమే అందుబాటులో ఉంది.

# ప్రజావాణిలో పురుగుల మందు తాగిన రైతు: హరీష్ రావు



హైదరాబాద్: నిన్న ఖమ్మం జిల్లాలో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే, బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా ప్రజావాణిలో తన సమస్యను పట్టించుకోవడం లేదని పురుగుల మందు తాగి మరో రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమైన విషయమని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు మండిపడ్డారు. హరీష్ రావు తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరగటం నిత్యకృత్యం అవుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి తగిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా ఐజా మండలం గుడిదొడ్డి గ్రామానికి చెందిన పరశురాముడు అనే రైతు 5 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేశారు. దీనిపై అధికారుల దగ్గరికి వెళ్లిన పట్టించుకోవడం లేదని, ప్రజావాణిలో తన సమస్య పరిష్కారం అవ్వడం లేదని కలెక్టర్ ఛాంబర్లో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్టు సమాచారం.

# బీహార్‌లో కూలిన మరో వంతెన




శివన్ (బీహార్) : బీహార్‌లో వంతెనలు కూలిపోతున్న ఘటనలు కొనసాగుతున్నాయి. తాజాగా బుధవారం ఉదయం శివన్ జిల్లాలో గండకీ నదిపై ఒక వంతెనలో కొంత భాగం కూలిపోయింది. రాష్ట్రంలో గడచిన 15 రోజుల్లో కూలిన ఏడవ వంతెన ఇది. శివన్ జిల్లా దేవ్‌రియా బ్లాక్‌లో గల చిన్న వంతెన మహారాజ్‌గంజ్ జిల్లాలో పలు గ్రామాలను అనుసంధానిస్తుంది. ఈ ఘటనలో ఇంత వరకు ప్రాణ నష్టం గురించిన సమాచారం లేదు. కాగా, గడచిన 11 రోజుల్లో శివన్ జిల్లాలో ఈ విధంగా కూలిన వంతెన ఇది రెండవది. వంతెన కూలిపోవడానికి అసలు కారణంపై దర్యాప్తు జరుగుతోందని డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ ముఖేష్ కుమార్ తెలియజేశారు. బ్లాక్ నుంచి సీనియర్ అధికారులు ఇప్పటికే ఆ ప్రదేశానికి చేరుకున్నారని ఆయన తెలిపారు. 'ఈ సంఘటన తెల్లవారు జామున సుమారు 5 గంటలకు సంభవించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ వంతెనను 1982–83లో నిర్మించారు. కొన్ని రోజులుగా మరమ్మతు పనులు సాగుతున్నాయి' అని కుమార్ వివరించారు. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వంతెన కూలిపోవడానికి కారణమై ఉండవచ్చునని, గండకీ నదిలో పెరిగిన నీటి ప్రవాహం వల్ల వంతెన స్తంభాలు బలహీనపడి ఉండవచ్చునని గ్రామస్థులు అభిప్రాయం వెలిబుచ్చారు.

# బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో విజయగాథలే.. : కేసీఆర్





హైదరాబాద్: రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాధలు లేవని.. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అటునుంచి పదేండ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కున్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణను అష్ట దిగ్బంధనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు.. వాళ్లు రాసిందే రాత గీసిందే గీతగా నడిచేదని గుర్తుచేశారు. అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, తెలంగాణ వ్యతిరేకతకు, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబు నాయుడును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. అలాంటి సమైక్యవాద కుటిల వ్యవస్థలనే బద్దలుకొట్టి తెలంగాణను సాధించి.. కలబడి నిలబడిన తెలంగాణ సమాజం, భవిష్యత్తులో ఎలాంటి ప్రతిబంధక పరిస్థితులనైనా అధిగమిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని కార్యకర్తల జై తెలంగాణ నినాదాల నడుమ కేసీఆర్ ప్రకటించారు. శత్రువుల ప్రత్యర్థుల కుటిల యత్నాలను అధిగమిస్తూ అప్రతిహతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో నిన్నటి ఓటమితో దిష్టి తీసినట్టయిందని, తిరిగి పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణను కూడగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన అలవిగాని హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని నాలుక కరుసుకుంటున్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో మున్నెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేండ్లపాటు సంక్షేమం అభివృద్ధిని అందిస్తూ అన్ని తీర్లా అండగా నిలబడ్డ బీఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు త్వరలోనే రానున్నాయని స్పష్టం చేశారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే 50 ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ, ఈ నేపథ్యంలో ప్రజలు అనతికాలంలోనే కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని సోదాహరణలతో కేసీఆర్ వివరించారు. 'మరికొద్ది రోజుల్లోనే టార్చ్‌లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని' కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, అప్పుడిదాక ఓపికతో ప్రజా సమస్యలపైన పోరాడుతూ వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు.




# రాజ్యసభలో ఇండియా కూటమి పార్టీల వాకౌట్



న్యూఢిల్లీ : బుధవారం రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తుండగా జోక్యానికి ప్రతిపక్ష నాయకుడు (ఎల్ఒపి) మల్లికార్జున్ ఖర్గేకు అనుమతి లభించకపోవడంతో కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి పార్టీలు సభలో నుంచి వాకౌట్ చేశాయి. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని మోడీ సమాధానం ఇస్తుండగా ఎల్ఒపి ఖర్గే జోక్యం చేసుకోవాలని అనుకున్నారు. కానీ ఖర్గే విజ్ఞప్తులను చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. దీనితో ఇండియా కూటమి ఎంపిలు నినాదాలు చేస్తూ, ఎల్ఒపి ఖర్గేని మాట్లాడనివ్వాలని కోరారు. వారి నినాదాల మధ్య మోడీ తన ప్రసంగం కొనసాగించారు. ఇది కొంత సేపు కొనసాగింది. తనను మాట్లాడనివ్వాలని ఖర్గే పదే పదే అభ్యర్థించారు. ఖర్గేకు ఎట్టకేలకు అనుమతి లభించినప్పుడు ఇండియా కూటమి ఎంపిలు సభలో నుంచి వాకౌట్ చేశారు. వారి వాకౌట్‌ను ధన్‌ఖర్ ఖండించారు. అది రాజ్యాంగానికి అవమానకరం అని ఆయన అన్నారు. మోడీ కూడా వారి వాకౌట్‌ను గర్హించారు. తాను స్వప్రయోజనం కోసం ప్రయత్నించడం లేదని, కానీ తన ప్రభుత్వ పని తీరును వివరించడం తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానాన్ని రాజ్యసభ ఆమోదించిన అనంతరం సభ నిరవధికంగా వాయిదా పడింది. జూన్ 27న మొదలైన రాజ్యసభ 264వ సెషన్ ధన్యవాదాల తీర్మానానికి ప్రధాని మోడీ సమాధానం ఇచ్చిన తరువాత తీర్మానాన్ని ఆమోదించిన పిమ్మట సభ వాయిదా పడింది. లోక్‌సభను మంగళవారం నిరవధికంగా వాయిదా వేసిన విషయం విదితమే.

**ప్రతిపక్షం వాకౌట్ 'ప్రమాదకర సంప్రదాయం': ధన్‌ఖర్**

ప్రధాని మోడీ సమాధానం ఇస్తున్న సమయంలో వాకౌట్ చేయడం ద్వారా ప్రతిపక్షం 'ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన ప్రమాదకర సంప్రదాయాన్ని' నెలకొల్పిందని రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖర్ బుధవారం విమర్శించారు. సభను నిరవధికంగా వాయిదా వేసే ముందు ధన్‌ఖర్ ముగింపు ఉపన్యాసం ఇస్తూ, సెషన్ సమయంలో సభాధ్యక్షుని వేదిక ముందుకు ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే రావడం 'పార్లమెంటరీ ప్రవర్తనకు, ఔచిత్యానికి అవమానకరం' అని కూడా ధన్‌ఖర్ వ్యాఖ్యానించారు. సెషన్ కార్యక్రమాలపై చైర్మన్ వివరణ ఇస్తూ, అధికార పక్షం, ప్రతిపక్షం నుంచి సభ్యులు చురుకుగా పాల్గొనగా, కొన్ని వ్యాఖ్యలు 'కార్యకలాపాలను దెబ్బ తీసిన అంతరాయాలు నన్ను బాగా కలచివేశాయి' అని చెప్పారు. 'అనుభవజ్ఞులైన సభ్యులు బాధ్యతారహితంగా ప్రవర్తించడం ముఖ్యంగా బాధాకరం.

అంతరాయం ముందు పేర్కొన్న కార్యకలాపాలను అడ్డుకోవడమే కాకుండా ఈ ప్రసిద్ధ వ్యవస్థ ప్రతిష్ఠను కూడా దెబ్బ తీస్తుంది' అని ఆయన స్పష్టం చేశారు. ఖర్గే శుక్రవారం రాజ్యసభ వెల్‌లోకి ప్రవేశించడాన్ని ధన్‌ఖర్ ప్రస్తావిస్తూ, 'తుదకు ప్రతిపక్ష నాయకుడు కూడా సభ వెల్‌లోకి రావడం ఎంతైనా బాధాకరం. అది పార్లమెంటరీ ప్రవర్తనకు, ఔచిత్యానికి అవమానకరం' అని పేర్కొన్నారు. 'ఈ సభ సమాలోచనలు, చర్చలు, సంభాషణల ఆలయం కావడానికి వీలుగా సభ్యులు తమ ప్రవర్తనను చూపాలి' అని ఆయన కోరారు. 'ఇప్పుడు వారి వాకౌట్ తీవ్ర బాధాకరం, ఇది చారిత్రక సందర్భం. ప్రభుత్వం మూడవ టెర్మ్‌లో ఉంది. ప్రధాని ఆరు దశాబ్దాల తరువాత ప్రభుత్వానికి వరుసగా సారథ్యం వహిస్తున్నారు. వారు తమ రాజ్యాంగ బాధ్యతల నుంచి వాకౌట్ చేశారు. అది ప్రజాస్వామిక విలువలకు విరుద్ధమైన ప్రమాదకర సంప్రదాయాన్ని నెలకొల్పింది' అని ధన్‌ఖర్ పేర్కొన్నారు. ఎగువ సభ 264వ సెషన్ పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో మొదలైంది. 'అది ప్రభుత్వ అజెండాను విశదం చేసిన ముఖ్యమైన సంప్రదాయం' అని చైర్మన్ అన్నారు. వరుసగా మూడవ సారి ప్రధానిగా తాను ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మోడీ తన కొత్త మంత్రి మండలిని సభకు పరిచయం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై 21 గంటలకు పైగా సాగిన చర్చలో 76 మంది సభ్యులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన 19 మంది సభ్యుల తొలి ప్రసంగాలను కూడా సభ ఆలకించింది' అని ధన్‌ఖర్ తెలియజేశారు. ప్రధాని 'చర్చలో పాల్గొంటూ స్ఫూర్తిదాయక ప్రసంగం' చేశారని రాజ్యసభ చైర్మన్ తెలిపారు. అయితే, నిర్బంధ వాయిదాల కారణంగా సభ 43 నిమిషాలు కోల్పోయిందని, కానీ, ఆ లోటును 'లంచ్ విరామం, నిర్ణీత వ్యవధిని మించి సమావేశం కావడం ద్వారా చర్చను కొనసాగించి భర్తీ చేసింది' అని ఆయన తెలిపారు. 'నిర్ణీత వ్యవధిని మించి సమావేశం కావడం ద్వారా మనం 100 శాతం పైగా ఉత్పాదకత సాధించాం' అని ధన్‌ఖర్ చెప్పారు.

# కజిరంగ నేషనల్ పార్క్‌ను ముంచెత్తిన వరద.. నీట మునిగిన జంతువులు..



అస్సాంలో వరద బీభత్సం కొనసాగుతోంది. 8 నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ వరదల కారణంగా 23 జిల్లాల్లో 11.3 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. ఇక ఈ ఏడాది వరదలు, కొండ చరియలు విరిగిపడటం, తుపానుల కారణంగా రాష్ట్రంలో మొత్తం 48 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 2 లక్షల మంది ప్రజలు ముంపు ప్రాంతంలో చిక్కుకుపోయారు. వారందరినీ అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 72 పునరావాస శిబిరాలను అధికారులు ఏర్పాటు చేశారు. అందులో 8 వేల మందికిపైగా తలదాచుకుంటున్నారు. బ్రహ్మపుత్ర నది ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తోంది. దీంతో దిబ్రూగఢ్ జిల్లాలో పరిస్థితి దారుణంగా తయారైంది. గువహటిలో నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న దేవతా విగ్రహాలు నీట మునిగాయి. ఇక ఈ వరదల కారణంగా కజిరంగ జాతీయ పార్కు తీవ్ర ప్రభావానికి గురైంది. పార్కులోకి భారీగా నీరు చేరింది. దీంతో నాలుగు జింకలు నీటమునిగి మృతి చెందాయి. సుమారు 24 ఇతర జంతువులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అస్సాం ప్రజలను తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఐఎండీ హెచ్చరికలతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు.

# నిన్నటి వరకు బీజేపీకి మిత్రపక్షంగా బీజేడీ.. ప్రతిపక్షాలతో కలిసి వాకౌట్



న్యూఢిల్లీ: నిన్నటి వరకు బీజేపీకి మిత్రపక్షంగా ఉన్న బిజూ జనతాదళ్ (బీజేడీ) తన తీరును మార్చుకున్నది. ఇకపై పార్లమెంట్‌లో బీజేపీకి మద్దతు ఇవ్వకూడదని నిర్ణయించింది. తాజాగా ప్రతిపక్షాల చెంతకు చేరింది. వారితో కలిసి రాజ్యసభ నుంచి వాకౌట్ చేసింది. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకు బీజేడీ మద్దతు ఇచ్చింది. ప్రధాని మోదీ రెండో ప్రభుత్వం హయాంలో పలు కీలక బిల్లుల ఆమోదానికి సహకరించింది. జమ్ముకశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దు చేసి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన బిల్లు, ఉగ్రవాద నిరోధక చట్టం (యూఏపీఏ), సమాచార హక్కు చట్టానికి సవరణలు, ఢిల్లీ అధికారులపై లెఫ్టినెంట్ గవర్నర్‌కు పూర్తి నియంత్రణ కల్పించిన చట్టం వంటి అనేక వివాదస్పద బిల్లులకు పూర్తి మద్దతు ఇచ్చింది. అత్యవసర సమయంలో బీజేపీకి అత్యున్నత మిత్రపక్షంగా బీజేడీ వ్యవహరించింది. కాగా, 24 ఏళ్ల పాటు ఒడిశాకు సీఎంగా ఉన్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ ఇటీవల జరిగిన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభావాన్ని చవి చూసింది. 12 ఎంపీ సీట్లలో ఓటమితోపాటు ఒడిశాలో అధికారాన్ని కోల్పోయింది. దీంతో ఒడిశాలో చాలా కాలం తర్వాత బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో బీజేడీ తన తీరును మార్చుకున్నది. ఇకపై పార్లమెంట్‌లో బీజేపీకి మద్దతు ఇవ్వకూడదని నిర్ణయించింది. ప్రతిపక్షాలతో కలిసి బీజేపీకి వ్యతిరేకంగా గళమెత్తింది. బుధవారం రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం ఇచ్చిన ఆయన యూపీఏ మాజీ చైర్‌పర్సన్ సోనియా గాంధీపై విమర్శలు చేశారు. 'ఈ వ్యక్తులు ఆటో పైలట్, రిమోట్ పైలట్‌తో ప్రభుత్వాన్ని నడపడానికి అలవాటు పడ్డారు. వారికి పని చేయడంపై నమ్మకం లేదు, ఎలా వేచి ఉండాలో వారికి తెలుసు' అని విమర్శించారు. దీంతో ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలిపాయి. మల్లికార్జున్ ఖర్గే జోక్యానికి రాజ్యసభ చైర్మన్ అనుమతించలేదు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com